



VARTHAA SAKSHAMU
RNI.Title Code: APTEL/25/A5153

# వార్త సాక్ష్యం

తెలుగు దిన పత్రిక

Editor : SAGINALA RAVI KUMAR

హైదరాబాద్, విజయవాడ సంపుటి : 01 సంచిక : 61 శుక్రవారం 31 జూలై 2026 పేజీలు : 8 వెల : 2/-

## మోదీ ఫేస్‌బుక్ పోస్టు పై ఆంక్షలు.. మెటాకు కేంద్రం మరోసారి సమన్లు

- పూర్తి వివరణ కోరిన కేంద్ర ప్రభుత్వం
- సాంకేతిక, విధానపర వివరణపై దృష్టి
- సాంకేతిక లోపమే కారణమన్న మెటా
- ఘటనను నిశితంగా పరిశీలిస్తున్న కేంద్రం



2

## ఇరాన్‌కు చైనా ఆయుధాలు ఇస్తే తీవ్ర నిరాశ చెందుతా: ట్రంప్

ఇరాన్‌కు చైనా ఆయుధాలను విక్రయిస్తే తాను తీవ్ర నిరాశకు గురవుతానని అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించారు. ఇరాన్‌కు ఎలాంటి సైనిక ఆయుధాలు సరఫరా చేయబోమని చైనా అధ్యక్షుడు షి జిన్‌పింగ్ గతంలో తనకు స్వయంగా హామీ ఇచ్చారని, ఆ మాట పై ఆయన నిలబడతారని ఆశిస్తున్నట్లు చెప్పారు.



Photo Illustr

2

## ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 11 లక్షల పైగా స్వాహా




2

- ఓ ఉద్యోగి డబ్బులు డ్రా చేసినట్టు సమాచారం
- ప్రభుత్వ సొమ్మును స్వాహా చేసేందుకు ప్రయత్నించిన ఉద్యోగి
- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వైనం
- ఇంటిగుట్టు బయటికి రాకుండా లోలోపల మంతనాలు
- డబ్బులు స్వాహా చేసిన విషయం నిజమే కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుంకన్న

## ‘2034 వరకు నేనే సీఎం’.. సీఎం రేవంత్ కీలక హామీ

- టీచర్ల సమస్యలు తన బాధ్యతన్న సీఎం
- విద్యార్థుల కోసం పోరాడాలని పిలుపు
- 55 రోజుల్లో 11 వేల మంది టీచర్లను నియమించామని వ్యాఖ్య
- ఆర్నెల్లకోసారి ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం
- ప్రతి నెల ఒకటో తేదీన జీతాల హామీ



2

## పంచాయతీ నిధుల పక్కదారి పై పూర్తి విచారణ జరపాలి: కేంద్ర, రాష్ట్ర మంత్రులకు బండి సంజయ్ లేఖ

- పంచాయతీలకు కేంద్రం విడుదల చేస్తున్న నిధులను పక్కదారి పట్టిస్తున్నారన్న బండి సంజయ్
- నిబంధనలకు విరుద్ధంగా ఖర్చు చేయాలని సర్పంచులపై ఒత్తిళ్లు తెస్తున్నారని ఆరోపణ
- నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపించాలన్న బండి సంజయ్



2

## బస్ టికెట్‌తో పాటే ఆటో బుకింగ్.. టీజీఎస్ ఆర్టీసీ సరికొత్త సేవలు..

- ప్రయాణికుల కోసం‘ఫస్ట్ మైల్, లాస్ట్ మైల్’ కనెక్టివిటీకి ఆర్టీసీ శ్రీకారం
- ఇంటి నుంచి బస్టాప్‌కు, బస్టాప్ నుంచి గమ్యానికి ఈ-ఆటో సేవలు
- బస్ టికెట్‌తో కలిపి ఆటో రైడ్ బుక్ చేసుకునే ప్రత్యేక సౌకర్యం
- మొదట హైదరాబాద్‌లో ప్రయోగాత్మకంగా, తర్వాత ఇతర నగరాలకు విస్తరణ




2

## ఆపదలో ఉన్నవారికి సాయం చేయడంలోనే సంతృప్తి: నారా భువనేశ్వరి



2

- ఎన్టీఆర్ ట్రస్ట్‌తో 29 ఏళ్లుగా ప్రజలకు సేవ చేస్తున్నట్లు వెల్లడి
- కుప్పం ప్రజల ప్రేమాభిమానాలే మా కుటుంబానికి బలమని వ్యాఖ్య
- నాలుగు రోజుల పాటు వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న భువనేశ్వరి

VARTHAA SAKSHAMU RNI Title Code: APTEL/25/A5153
వార్త సాక్ష్యం తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR



# ‘2034 వరకు నేనే సీఎం’.. సీఎం రేవంత్ కీలక హామీ

విద్యాశాఖలో సంస్కరణలు చేపడుతున్న ప్రతిసారీ కొందరు ఉపాధ్యాయ సంఘాల నాయకులు తన పై విమర్శలు చేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అయితే వారి సమస్యలను పరిష్కరించే బాధ్యత పూర్తిగా తనదేనని స్పష్టం చేశారు. ఇకపై ఉపాధ్యాయ సంఘాలు తమ వ్యక్తిగత సమస్యల కోసం కాకుండా విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. ఫిన్‌లాండ్, జర్మనీ పర్యటన ముగించుకుని వచ్చిన ఉపాధ్యాయుల బృందంతో ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో జరిగిన సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులకు తాను ఒక్కటే చెబుతున్నానని రేవంత్ అన్నారు. “మీ సమస్యలు నాకు వదిలేయండి. మీరు అడగకముందే వాటిని పరిష్కరిస్తాను. ప్రమోషన్లు, బదిలీలు కూడా మీ ఇంటి వద్దకే పంపించాం. ఇకపై మీకోసం కాదు.. విద్యార్థుల సమస్యల కోసం నాతో కొట్లాడండి” అని సూచించారు. విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని కోరారు. 2034 వరకు తానే ముఖ్యమంత్రిగా ఉంటానని వ్యాఖ్యానించిన రేవంత్ రెడ్డి, ఆ లోపు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పూర్తి బాధ్యత వహిస్తానన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కేవలం 55 రోజుల్లో 11 వేల మంది ఉపాధ్యాయులను నియమించామని గుర్తు చేశారు. ఇలాంటి నియామకాలు గతంలో ఎప్పుడైనా జరిగాయా అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం ఉపాధ్యాయులదేనని, అందుకే వారి సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. రాబోయే ఐదేళ్లలో తెలంగాణ విద్యాశాఖను ప్రపంచ దేశాలు ఆదర్శంగా చూసే స్థాయికి తీసుకెళ్లాలని రేవంత్ పిలుపునిచ్చారు. పంచవర్ష ప్రణాళిక తరహాలో ఉపాధ్యాయ సంఘాలు ప్రతిజ్ఞ చేసి పని చేయాలని కోరారు. అలాంటి కృషి చేస్తే విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు వస్తాయని అన్నారు. దేశానికి విద్య, వైద్య రంగాల్లో తెలంగాణే నాయకత్వం ఎందుకు ఇవ్వకూడదని ప్రశ్నించారు. ఇక పై ప్రతి ఆరు నెలలకు ఒకసారి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఉపాధ్యాయ సంఘాల నాయకులతో నేరుగా చర్చిస్తానని సీఎం హామీ ఇచ్చారు. వారి సమస్యల పరిష్కారానికి క్రమం తప్పకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. గతంలో ఒకటో తేదీన ఉద్యోగుల జీతాలు సమయానికి పడేవి కాదని, ఇప్పుడు మాత్రం అడగకుండానే ప్రతి నెల ఒకటో తారీఖున జీతాలు జమ చేస్తున్నామని తెలిపారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కూడా అదే రోజు వేతనాలు చెల్లిస్తున్నామని వెల్లడించారు.

# ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 11 లక్షల పైగా స్వాహా

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓ ఉద్యోగి ఏకంగా 11 లక్షలకు పైగా డబ్బులు స్వాహా చేసిన విషయం ఆలస్యంగా తెలుగులోకి వచ్చింది విషయం తెలుసుకున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించి ఆ ఉద్యోగిని పిలిపించి ప్రభుత్వ సొమ్మును కాజేసేందుకు ప్రయత్నించిన ఉద్యోగం నుంచి రికవరీ చేసే విధంగా రహస్యంగా లోలోపల మంతనాలు కొనసాగిస్తున్న విషయం పట్టణంలో సంచలనంగా మారింది విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయాల్సిన అధ్యా పకులే తప్పు చేస్తే ఎలా అని పలువురు ప్రశ్నిస్తున్నారు అసలు ఎందుకు ఆ సొమ్మును స్వాహా చేయాలని చూశారు అనే విషయాలు పాఠకులకు పూర్తిగా తెలుపుదాం... నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓ ఉద్యోగికి ప్రమోషన్ రావడంతో జూన్ 16వ తేదీన మరో కళాశాలకు బదిలీపై వెళ్లిన విషయం అధ్యాపకులకు అందరికీ తెలిసిన విషయమే అయితే అత్యవసర పరిస్థితులలో 11 లక్షలకు పైగా ఉన్న డబ్బులను ఎందుకు స్వాహా చేయాలనే విషయం నేటికీ ఎవరికీ అర్థం కాలేదు ఒకవేళ ఫ్రోజరీ సంతకాలు చేసి చెక్కుల ద్వారా డబ్బులు డ్రా చేశాడా...!? లేక కళాశాల ప్రిన్సిపాల్ కు తెలిసే.. డబ్బులు డ్రా చేశాడా.. అనే విషయం తెలియలేదు జూనియర్ కళాశాలలో ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసే అధ్యాపకులే.. ఇలా తప్పుడు మార్గం ఎంచుకుంటే విద్యార్థుల భవిష్యత్తు ఏమి తీర్చిది ద్దుతారంటూ పలు విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు స్వాహా చేసిన 11 లక్షల డబ్బులపై ఉన్నతాధికారుల మౌనం ఏమిటి అని పలువురు ప్రశ్నిస్తున్నారు ఏది ఏమైనప్పటికీ ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డబ్బులు స్వాహా చేసిన ఆ ఉద్యోగిపై చర్యలు తీసుకుంటారా లేక వదిలేస్తారా అనే విషయం లేచి చూద్దాం ఈ విషయంపై ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుంకన్న ను ప్రభాతవార్త వివరణ కోరగా ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 11 లక్షలకు పైగా డబ్బులు ఓ ఉద్యోగి స్వాహా చేసిన విషయం నిజమేనని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుంకన్న గురువారం ప్రభాతవార్తకు తెలిపారు డబ్బులు స్వాహా చేసిన ఆ ఉద్యోగిపై కళాశాల ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని వివరించారు తప్పు చేసిన విషయంపై ఉన్నతాధి.కారులకు తెలపడంతో ఆ ఉద్యోగి తీసుకున్న ప్రభుత్వ సొమ్మును రికవరీ చేయకపోతే ఉన్నతాధికారుల ఆదేశాలతో తగు చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు

# ఆపదలో ఉన్నవారికి సాయం చేయడంలోనే సంతృప్తి: నారా భువనేశ్వరి

ఆపదలో ఉన్నవారికి అండగా నిలిచి సాయం చేయడంలోనే నిజమైన సంతృప్తి లభిస్తుందని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి అన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్‌లో 29 ఏళ్లుగా తన ప్రయాణం ప్రజాసేవకే అంకితమైందని ఆమె తెలిపారు. కుప్పం ప్రజలు తమ కుటుంబంపై చూపిస్తున్న ప్రేమాభిమానాలే తమకు కొండంత బలమని చెప్పారు. కుప్పం నియోజకవర్గంలో నాలుగు రోజుల పర్యటనలో భాగంగా ఆమె పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు మిషన్లు, చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు, వినికిడి సమస్య ఉన్న పలువురికి వినికిడి యంత్రాలను అందజేశారు. కుప్పంలో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ‘స్వయం ఉపాధికి చేయూత’ కార్యక్రమంలో భువనేశ్వరి పాల్గొన్నారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబం సంతోషంగా ఉండాలంటే అది మహిళల చేతిలోనే ఉంటుందని ఆమె పేర్కొన్నారు. “ఏమీ తెలియదు.. ఏమీ చేయలేను” అని భయపడకుండా ధైర్యంగా ముందడుగు వేస్తే మహిళలు అనుకున్న లక్ష్యాలను సాధించగలరని భువనేశ్వరి సూచించారు. చంద్రబాబు నాయుడు ప్రోత్సాహంతో తాను వ్యాపార రంగంలోకి అడుగు పెట్టానని భువనేశ్వరి తెలిపారు. మహిళలకు ఉపాధి అవకాశాలు, ఆర్థిక చేయూత కల్పించాలనే లక్ష్యంతో కుప్పంలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేశామని చెప్పారు. కుప్పం మహిళలు తయారు చేస్తున్న ఉత్పత్తులకు విస్తృత మార్కెటింగ్ కల్పించేందుకు హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ట్రస్ట్ కార్యాలయంలో ‘స్త్రీ శక్తి హస్తకళా స్టోర్’ ఏర్పాటు చేశామని వెల్లడించారు. అక్కడి విక్రయాల ద్వారా వచ్చే లాభాన్ని తిరిగి మహిళలకే అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఏ రంగంలోనైనా విజయాన్ని సాధించాలంటే సమష్టి కృషి ఎంతో కీలకమని భువనేశ్వరి అన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్‌కు దాతలు అందిస్తున్న సహాయాన్ని ఎప్పటికీ మర్చిపోలేమని పేర్కొన్నారు. చల్లపల్లి ఎన్టీఆర్ స్కూల్ తన హృదయానికి ఎంతో దగ్గరగా ఉంటుందని చెప్పారు. ఆ స్కూల్ ద్వారా అనాథ పిల్లలకు విద్యను అందిస్తున్నందుకు ఎంతో సంతృప్తిగా ఉందన్నారు.

# పంచాయతీ నిధుల పక్కదారి పై పూర్తి విచారణ జరపాలి: కేంద్ర, రాష్ట్ర మంత్రులకు బండి సంజయ్ లేఖ

తెలంగాణలోని గ్రామ పంచాయతీలకు కేంద్ర ఆర్థిక సంఘం విడుదల చేస్తున్న నిధుల వినియోగంలో తీవ్ర అక్రమాలు జరుగుతున్నాయని, మార్గదర్శకాలకు విరుద్ధంగా నిధులను పక్కదారి పట్టిస్తున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. కేంద్ర నిధులను నిబంధనలకు విరుద్ధంగా ఖర్చు చేయాలంటూ పంచాయతీ అధికారులపై, సర్పంచులపై ఒత్తిళ్లు తెస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిధుల దుర్వినియోగంపై పూర్తిస్థాయి నిష్పాక్షిక విచారణ జరిపించాలని కోరుతూ కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్కలకు బండి సంజయ్ లేఖలు రాశారు. సర్పంచులు తమకు ఎదురవుతున్న ఒత్తిళ్లపై ఆధారాలతో సహా ఇచ్చిన ఫిర్యాదులను లేఖలకు జత చేసినట్లు ఆయన తెలిపారు. “గ్రామీణ వ్యవస్థకు, ప్రజాస్వామ్యానికి పంచాయతీరాజ్ వ్యవస్థే మూలస్తంభం. ఇక్కడ నిధులు పక్కదారి పడితే గ్రామాల అభివృద్ధి స్తంభించిపోవడమే కాకుండా, పంచాయతీల ఆర్థిక స్వయం ప్రతిపత్తి దెబ్బతింటుంది” అని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర మంత్రులు తక్షణమే జోక్యం చేసుకుని, ఆధారాల ఆధారంగా పూర్తిస్థాయి విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు.

# బస్ టికెట్‌తో పాటే ఆటో బుకింగ్.. టీజీఎస్ ఆర్టీసీ సరికొత్త సేవలు..

తెలంగాణలో ప్రజా రవాణాను మరింత సులభతరం చేసే దిశగా టీజీఎస్‌ఆర్టీసీ మరో విప్లవాత్మక నిర్ణయం తీసుకుంది. బస్సు ప్రయాణికులకు ఇంటి నుంచి బస్ స్టాప్ వరకు, బస్సు దిగాక గమ్యస్థానం వరకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రయాణాన్ని కొనసాగించేందుకు ‘ఫస్ట్ మైల్ టు లాస్ట్ మైల్’ కనెక్టివిటీ విధానాన్ని అమలు చేయనుంది. ఇందులో భాగంగా త్వరలోనే రాష్ట్రంలో ఎలక్ట్రిక్ ఆటోలను ప్రవేశపెట్టేందుకు సన్నాహాలు చేస్తోంది. ఈ మేరకు ప్రముఖ ఎలక్ట్రిక్ ఆటో తయారీ కంపెనీలతో ఆర్టీసీ ఉన్నతాధికారులు చర్చలు జరుపుతున్నారు. ఈ చర్చలు కొలిక్కి వచ్చిన వెంటనే ఈ-ఆటోలు రోడ్డెక్కనున్నాయి. ఈ కొత్త విధానంలో ప్రయాణికులు తమ బస్ టికెట్‌ను బుక్ చేసుకునే సమయంలోనే అదనంగా ఆటో రైడ్‌ను కూడా ఒకేసారి బుక్ చేసుకునేలా ప్రత్యేక సౌకర్యం కల్పించనున్నారు. దీని ద్వారా ప్రయాణికులను వారి నివాసం నుంచి సమీప బస్ పాయింట్‌కు, అలాగే బస్సు దిగిన తర్వాత అక్కడి నుంచి వారి చివరి గమ్యస్థానానికి ఈ-ఆటోలు సురక్షితంగా చేరవేస్తాయి. ఫలితంగా ప్రయాణికులకు విలువైన సమయం ఆదా అవడంతో పాటు బస్టాప్‌లకు చేరుకోవడానికి, అక్కడి నుంచి గమ్యస్థానాలకు వెళ్లడానికి పడే ప్రయాసలు తప్పుతాయి. ఈ ఎలక్ట్రిక్ ఆటో సేవలను ప్రయోగాత్మకంగా తొలుత గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రారంభించాలని అధికారులు నిర్ణయించారు. ఇక్కడ లభించే స్పందన, ఫలితాల ఆధారంగా రెండో దశలో వరంగల్, కరీంనగర్, ఖమ్మం, నిజామాబాద్ వంటి రాష్ట్రంలోని ఇతర ప్రధాన నగరాలకు దశలవారీగా విస్తరించాలని యోచిస్తున్నారు . ముఖ్యంగా ప్రస్తుతం నగరంలో అధిక ఛార్జీలతో నడుస్తున్న ఓలా, ఉబర్, ర్యాపిడో వంటి ప్రైవేట్ రైడ్ హెయిలింగ్ యాప్‌ల కన్నా గణనీయంగా తక్కువ ఛార్జీలతో ఈ సేవలను అందించేందుకు ఆర్టీసీ ప్రణాళికలు రూపొందిస్తోంది. ఈ నిర్ణయం వల్ల హైదరాబాద్ శివారు ప్రాంతాలైన ఎల్బీనగర్, ఉప్పల్, మియాపూర్, పటాన్‌చెరు, శంషాబాద్, ఘట్‌కేసర్ వంటి కనెక్టివిటీ సమస్యలున్న ప్రాంతాల ప్రజలకు గొప్ప ఊరట లభించనుంది. ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేయడంలో ఆర్టీసీ ఈ-ఆటోల నిర్ణయం ఒక మైలురాయిగా నిలుస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## మోదీ ఫేస్‌బుక్ పోస్టు పై ఆంక్షలు.. మెటాకు కేంద్రం మరోసారి సమన్లు

ప్రధాని నరేంద్ర మోదీ ఫేస్‌బుక్ పోస్టు పై తాత్కాలికంగా ఆంక్షలు విధించిన ఘటనను కేంద్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ఈ అంశంపై పూర్తి వివరణ ఇవ్వాలని మెటా (ఫేస్‌బుక్ మాతృసంస్థ)ను కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ ఆదేశించింది. ఇందుకోసం మెటా సీనియర్ అధికారులను రానున్న ఏడు నుంచి పది రోజుల్లో హాజరు కావాలని కోరింది. ఘటన ఎలా జరిగింది, భవిష్యత్తులో మళ్లీ జరగకుండా ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారనే అంశాలపై సమగ్ర వివరణ ఇవ్వాలని స్పష్టం చేసింది. ఈ వ్యవహారంపై మాట్లాడిన మంత్రిత్వ శాఖ కార్యదర్శి ఎస్. కృష్ణన్, మెటా నుంచి విధానపరంగా, సాంకేతికంగా పూర్తి వివరాలు కోరుతున్నామని తెలిపారు. ఈ ఘటన వెనుక ఉన్న కారణాలను పూర్తిగా తెలుసుకోవాలన్నదే కేంద్రం ఉద్దేశమని చెప్పారు. భారత ప్రభుత్వం తన ఆందోళనలను నేరుగా మెటా దృష్టికి తీసుకెళ్లి, ఈ తప్పిదం ఎలా జరిగిందో పూర్తి నివేదిక కోరుతోందని వెల్లడించారు. కేవలం ప్రాథమిక వివరణతో సరిపెట్టే పరిస్థితి లేదని స్పష్టం చేశారు. ఈ ఘటనపై మెటా ఇప్పటికే విచారం వ్యక్తం చేస్తూ క్షమాపణ చెప్పిందని ఎస్. కృష్ణన్ తెలిపారు. తొలి దశలో సాంకేతిక లోపం వల్లే ఈ సమస్య ఏర్పడిందని కంపెనీ వివరణ ఇచ్చిందన్నారు. అయినా ఆ సమాధానం పూర్తిస్థాయిలో సంతృప్తికరంగా లేదని కేంద్రం భావిస్తున్నట్లు చెప్పారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఎలాంటి భద్రతా చర్యలు చేపడుతున్నారో కూడా వివరించాలని మెటాను కోరినట్లు వెల్లడించారు. ఈ పరిణామానికి ముందు కూడా మెటా సీనియర్ అధికారిని కేంద్ర ప్రభుత్వం పిలిపించింది. జులై 23న ప్రధాని మోదీ ఫేస్‌బుక్‌లో వీడియో సందేశాన్ని పోస్టు చేశారు. నీట్ ప్రశ్నపత్రం లీక్ ఘటనపై విద్యార్థులకు భరోసా ఇస్తూ, పరీక్షల అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అందులో పేర్కొన్నారు. అదే పోస్టుపై కొంతసేపు తాత్కాలిక ఆంక్షలు విధించడంతో వివాదం చెలరేగింది. ఈ ఘటన తర్వాత జులై 28 నుంచి కొత్త విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చినట్లు మెటా కేంద్రానికి తెలిపింది. ప్రధాని, ఇతర ప్రముఖ ప్రజాప్రతినిధుల ఖాతాల్లో ప్రచురించే పోస్టులపై అదనపు పర్యవేక్షణ ఉండేలా వ్యవస్థను మార్చినట్లు వివరించింది. అనుకోకుండా ఆంక్షలు విధించే పరిస్థితులు తలెత్తకుండా భద్రతా చర్యలను మరింత బలోపేతం చేసినట్లు వెల్లడించింది. అయినా ఈ వివరణపై పూర్తి స్పష్టత వచ్చే వరకు కేంద్రం ఈ వ్యవహారాన్ని నిశితంగా పరిశీలించనుంది.

## ఇరాన్‌కు చైనా ఆయుధాలు ఇస్తే తీవ్ర నిరాశ చెందుతా: ట్రంప్

ఇరాన్‌కు ఎలాంటి సైనిక ఆయుధాలు సరఫరా చేయబోమని చైనా అధ్యక్షుడు షి జిన్‌పింగ్ గతంలో తనకు స్వయంగా హామీ ఇచ్చారని, ఆ మాటపై ఆయన నిలబడతారని ఆశిస్తున్నట్లు చెప్పారు. ఓవల్ ఆఫీస్‌లో విలేకరులతో మాట్లాడిన సందర్భంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. రాబోయే కొన్ని వారాల్లో ఇరాన్, చైనా నుంచి దాదాపు 400 భుజాలపై ఉంచి ప్రయోగించే క్షిపణులను అందుకోనుందనే వార్తల ఆధారంగా విలేకరులు ప్రశ్నించగా ట్రంప్ ఈ విధంగా స్పందించారు. ‘ఇది నిజంగా ఆశ్చర్యపరిచే విషయమే అవుతుంది. ఇరాన్‌కు ఆయుధాలు ఇవ్వబోమని షీ జిన్‌పింగ్ నాకు చాలా స్పష్టంగా చెప్పారు. ఒకవేళ అలా చేస్తే నేను తీవ్రంగా నిరాశ చెందుతానని కూడా ఆయనకు తెలుసు’ అని ట్రంప్ పేర్కొన్నారు. ఇటీవల సీఎన్ఎన్ ప్రచురించిన ఇంటెలిజెన్స్ నివేదిక ప్రకారం, విదేశీ మిత్రదేశాల సహకారంతో తన వైమానిక రక్షణ వ్యవస్థలను బలోపేతం చేసుకునేందుకు ఇరాన్ ప్రయత్నిస్తోందని, చైనా కూడా కొత్త ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌లను పంపేందుకు సిద్ధమవుతోందని తెలిపింది. అయితే దీనిపై ట్రంప్ స్పందిస్తూ, చైనా, రష్యాలు ఇరాన్‌కు ఆయుధాలు విక్రయించవద్దని గతంలోనే హెచ్చరించినట్లు గుర్తుచేశారు. తన ‘ట్రూత్ సోషల్’ మీడియా వేదికగా స్పందించిన ట్రంప్.. చైనా, రష్యాలు ప్రస్తుతం ఇరాన్‌కు ఎలాంటి సైనిక సహాయం అందించడం లేదని తాను భావిస్తున్నట్లు తెలిపారు. ‘ఒకవేళ వారు ఆ పని చేస్తే అది వారికి చాలా చెడు పరిణామాలకు దారితీస్తుంది. అది ఎంతమాత్రం వారి ప్రయోజనాలకు అనుకూలమైనది కాదు’ అని ట్రంప్ పేర్కొన్నారు.

## రాజ్యసభలో పబ్లిక్ పరీక్షల సవరణ బిల్లును ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన పరీక్షా పత్రాల లీకేజీ వ్యవహారాలపై కేంద్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపేందుకు సిద్ధమైంది. ఇప్పటికే లోక్‌సభ ఆమోదం పొందిన పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (అక్రమ పద్ధతుల నివారణ) సవరణ బిల్లు, 2026ను కేంద్ర సహాయ మంత్రి జితేంద్ర సింగ్ గురువారం రాజ్యసభలో ప్రవేశపెట్టారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకునే వారిని ఏమాత్రం సహించబోమని, పేపర్ లీకేజీల పట్ల తమ ప్రభుత్వం ‘జీరో టాలరెన్స్’ విధానాన్ని అవలంబిస్తోందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ప్రశ్నాపత్రాల లీకేజీని ప్రభుత్వం అత్యంత తీవ్రంగా పరిగణిస్తోందని ఆయన పేర్కొన్నారు. దేశంలోని విద్యార్థులు, యువత ప్రయోజనాలను కాపాడటంలో ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు ఈ బిల్లు ఒక నిదర్శనమని ఆయన తెలిపారు. ఈ చట్టాన్ని తీసుకురావడంలో ప్రధానమంత్రి ఏమాత్రం జాప్యం చేయలేదని కేంద్రమంత్రి వెల్లడించారు. ఈ సవరణ బిల్లు నిబంధనల ప్రకారం, పరీక్షల్లో అక్రమాలకు పాల్పడిన వ్యక్తులకు కనీసం ఐదేళ్ల నుంచి గరిష్ఠంగా పదేళ్ల వరకు జైలు శిక్షతో పాటు రూ. 50 లక్షల వరకు జరిమానా విధించనున్నారు. ఒకవేళ వ్యవస్థీకృత నేరాలకు పాల్పడితే, కనీస శిక్షను ఏడేళ్లకు పెంచడంతో పాటు జరిమానాను రూ. 10 కోట్ల వరకు విధించేలా ప్రతిపాదించారు. దర్యాప్తును రెండు నెలల్లో పూర్తి చేసి, ఛార్జిషీట్ దాఖలు చేసిన మూడు నెలల లోపు ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా విచారణ ముగించాలని ఈ బిల్లు నిర్దేశిస్తోంది. బిల్లుపై జరిగిన చర్చలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. నీట్ పేపర్ లీక్ అనంతరం ఎందరో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారని, ప్రభుత్వం ముందస్తు నివారణ చర్యలు ఎందుకు తీసుకోలేదని ఆయన ప్రశ్నించారు. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసి, తద్వారా ప్రధానమంత్రి మోదీ కుర్చీని కాపాడారని ఖర్గే వ్యాఖ్యానించారు.

## ఎఫ్-లైన్స్, పీజీఆర్ఎస్ దరఖాస్తుల సత్వర పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి

**-డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారి అరుణ్ కుమార్**



బండి ఆత్మకూరు జులై 30 వార్త సాక్ష్యం

మండల పరిధిలోని ఈర్నపాడు సచివాలయం కార్యాలయంలో మండల సర్వేయర్ జి .నాగప్రసాద్ మరియు గ్రామ సర్వేయర్ ల తో సమీక్ష సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, (పీజీఆర్ఎస్) ద్వారా అందిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనలకు అనుగుణంగా సకాలంలో డిస్పోజ్ చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నుండి వచ్చే పిర్యాదులు, వినతుల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.అలాగే ఎఫ్-లైన్ సర్వే పనులను ప్రభుత్వం నిర్దేశించిన విధి విధానాలు, ప్రామాణిక విధానాలప్రకారం నిర్వహించాలని తెలిపారు. సర్వే ప్రక్రియలో ఎలాంటి విధానపరమైన లోపాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకొని, పారదర్శకంగా, నాణ్యతతో పనులు పూర్తి చేయాలని గ్రామ సర్వేయర్లకు సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకు ప్రతి గ్రామ సర్వేయర్ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని డిప్యూటీ డైరెక్టర్ అరుణ్ కుమార్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో, మండల సర్వేయర్, గ్రామ సర్వేయర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రపంచ ట్రాఫికింగ్ వ్యతిరేక దినోత్సవంపై అవగాహన





ఆత్మకూరు జూలై 30 వార్త సాక్ష్యం

పట్టణంలోని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ప్రపంచ ట్రాఫికింగ్ వ్యతిరేక దినోత్సవం దృష్ట్యా న్యాయ అవగాహన కల్పించారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సుంకన్న న్యాయవాదులు పుల్లారెడ్డి, బలరాం నాయక్, భాస్కర్, రాంప్రసాద్ లు మాట్లాడుతూ మానవ అక్రమ రవాణాను ఎలా అరికట్టాలి విద్యార్థులు చదువుతోపాటు చట్టాలపై అవగాహన కల్పించుకునే విధంగా ముందుండాలని తెలియజేశారు ముఖ్యంగా చదువుకునే విద్యార్థుల్లో గ్రామీణ ప్రాంతాలలో జరిగే మానవ అక్రమ రవాణాలపై ప్రత్యేక నిగా ఉంచే విధంగా ముందు ఉండాలని వివరించారు విద్యార్థులు మంచి చదువు చదివి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా చదువులు చదవాలని అన్నారు న్యాయ వ్యవస్థపై నమ్మకం ఉండే విధంగా చట్టాలు ఉన్నాయని వివరించారు కళాశాల విద్యార్థులు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలు, బాలింతలకు ఉచిత పోషణ్ కిట్ల పంపిణీ




బాపట్ల,జులై 30 వార్త సాక్ష్యం

బాపట్ల పార్లమెంట్ పరిధిలో గర్భిణీలు, బాలింతల ఆరోగ్య పరిరక్షణకు లోక్‌సభ ప్యానల్ స్పీకర్, బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో ఉచిత పోషణ్ కిట్ల పంపిణీ కార్యక్రమం కొనసాగుతోంది. తాజాగా పర్చూరు నియోజకవర్గంలోని ఇంకొల్లు మండలంలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో లబ్ధిదారులకు పోషణ్ కిట్లను పంపిణీ చేశారు. గెయిల్ (GAIL) ఇండియా సీఎస్ఆర్ నిధులతో అవంత్ ఫౌండేషన్, కృష్ణప్రసాద్ ఫౌండేషన్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి. పోషకాహార కిట్లు అందించిన ఎంపీ కృష్ణప్రసాద్‌కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

# అడవుల సంరక్షణ, వన్యప్రాణుల పరిరక్షణ మనందరి బాధ్యత





**-అడవులు బాగుంటేనే మన జీవితాలు బాగుంటాయి**
**-అటవీ శాఖ అధికారి నాసిర్జా..**

బండి ఆత్మకూరు జులై 30 వార్త సాక్ష్యం

అడవులు బాగుంటేనే మన బతుకుల్లో వెలుగులు ఉంటాయని, అలాంటి అడవులను సంరక్షించుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని బండి ఆత్మకూరు అటవీశాఖాధికారి నాసిజా అన్నారు. ఈ మేరకు జిల్లా అటవీశాఖ అధికారి డాక్టర్ చైతన్య కుమార్ రెడ్డి ఐఎఫ్ఎస్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని ఈర్నపాడు గ్రామంలో గురువారం జిల్లా పరిషత్ హై స్కూల్ నందు గ్లోబల్ టైగర్ డే ను ఘనంగా నిర్వహించారు. గ్లోబల్ టైగర్ డే దినాన్ని పురస్కరించుకొని విద్యార్థినీ విద్యార్థులకు పలు అంశాలపై పోటీలు నిర్వహించారు. విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు అటవీ శాఖ అధికారి నాసిర్జ చేతుల మీదుగా బహుమతుల ప్రధానం చేశారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గ్లోబల్ టైగర్ డే సందర్భంగా అడవులు అందులో ఉండే వన్యప్రాణుల సంరక్షణపై ప్రతి ఒక్కరి బాధ్యత గురించి నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అడవులు మనకు స్వచ్ఛమైన గాలి, వాతావరణ సమతుల్యతను ఇస్తూ మానవాళి మనుగడకు ఎంతో ఉపకరిస్తున్నా యన్నారు. అంతేకాకుండా అడవులతోపాటు అడవుల లో ఉండే ప్రతి ఒక్క వన్యప్రాణిని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు. ముఖ్యంగా రిజర్వ్ ఫారెస్ట్ టైగర్ జోన్ కావడంతో అటవీ హక్కు చట్టాలు చాలా కఠిన తరంగా ఉన్నాయని, అనుమతులు లేకుండా అడవులలో ప్రవేశించిన వన్యప్రాణులను వేటాడిన విలువైన జీవితాన్ని జైలు పాలు చేసుకోవడం జరుగుతుందన్నారు. విద్యార్థిని విద్యార్థులతో పాటు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు కూడా అడవుల ప్రాముఖ్యత వన్యప్రాణుల సంరక్షణపై ప్రతి ఒక్కరికి తెలియజేయాలన్నారు. అడవులు అంతరించిన మానవాళి మనుగడ అంతమవుతుందని తెలుసుకోవాలన్నారు. అడవులు పచ్చగా ఉంటేనే మన జీవితాల్లో వెలుగులు ఉంటాయని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధురి, రవి శాఖ సిబ్బంది రమేష్, నాగరాజు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నల్లమల్లలో పులి మృతి.. అధికారికంగా వెల్లడించిన అటవీశాఖ





**-నాగలూటి రేంజ్‌లో వయోజన ఆడపులి కళేబరం గుర్తింపు**
**-ఎన్‌టీసీఏ మార్గదర్శకాల మేరకు పోస్టుమార్టం పూర్తి**
**-శరీర భాగాలన్నీ చెక్కుచెదరలేదని ప్రాథమిక నిర్ధారణ**

ఆత్మకూరు జూలై 30 వార్త సాక్ష్యం

ఆత్మకూరు ప్రాజెక్ట్ టైగర్ డివిజన్ పరిధిలోని నాగలూటి రేంజ్‌లో ఆడపులి మృతి చెందిన ఘటనపై అటవీశాఖ గురువారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. డిప్యూటీ డైరెక్టర్ విగ్నేష్ అప్పోవ్ మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించిన వివరాల మేరకు జూలై 29న గువ్వలకుంట్ల ఫారెస్ట్ సెక్షన్ అధికారి సిబ్బంది సాధారణ కాలినడక గస్తీ నిర్వహిస్తుండగా నందికొట్కూర్ రిజర్వ్ ఫారెస్ట్‌లోని కంపార్ట్‌మెంట్ నంబర్--857 ఇందిరేశ్వరం (వెస్ట్) బీట్ పరిధిలోని ఇసుకమడుగు రాస్తా సమీపంలో వయోజన ఆడపులి కళేబరాన్ని గుర్తించారు.వెంటనే ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేయగా నాగలూటి రేంజ్ అధికారి లక్ష్మి కుమారి,ఆత్మకూరు రేంజ్ అధికారి ప్రణీత భాయ్, శ్రీశైలం సబ్‌డివిజనల్ ఫారెస్ట్ అధికారి భబిత కుమారి, సంఘటనా స్థలానికి చేరుకుని ప్రాంతాన్ని భద్రపరిచి నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ (ఎన్‌టీసీఏ) నిర్దేశించిన ప్రామాణిక కార్యాచరణ విధానాల ప్రకారం చర్యలు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు.మృతిచెందినది వయోజన ఆడపులిగా నిర్ధారించిన అధికారులు జూలై 30న నియమిత పోస్టుమార్టం బృందం ఆధ్వర్యంలో



పోస్టుమార్టం నిర్వహించినట్లు తెలిపారు. ప్రాథమిక పరిశీలనలో పులి శరీర భాగాలన్నీ చెక్కుచెదరకుండా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.పులి మరణానికి గల ఖచ్చితమైన కారణాలు పోస్టుమార్టం నివేదిక అనంతరం మాత్రమే వెల్లడయ్యే అవకాశం ఉందని నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు డిప్యూటీ డైరెక్టర్ విగ్నేష్ అప్పోవ్ మీడియా ప్రకటన ద్వారా తెలియజేశారు.

# సున్నిపెంటలో నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**-"వన్ మంత్ - ఫోర్ విజిట్" కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహణ**

నంద్యాల, జులై 30 వార్త సాక్ష్యం

జిల్లా పరిపాలన ప్రజలకు మరింత చేరువ కావడం, స్థానిక సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించడం లక్ష్యంగా చేపట్టిన "వన్ మంత్ - ఫోర్ విజిట్" కార్యక్రమంలో భాగంగా నేడు శ్రీశైలం నియోజకవర్గంలోని సున్నిపెంటలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కృష్ణవేణి (రెడ్డివారి) కల్యాణ మండపంలో నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమంలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరిస్తారని తెలిపారు. వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అర్జీలను స్వీకరించి, సంబంధిత శాఖల ద్వారా తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు హాజరై ప్రజల సమస్యలను నేరుగా పరిశీలించి, వాటి పరిష్కారానికి



అవసరమైన చర్యలు తీసుకుంటారని కలెక్టర్ తెలిపారు. శ్రీశైలం నియోజకవర్గ పరిధిలోని శ్రీశైల మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి విజ్ఞప్తి చేశారు.

# శ్రీశైలం దేవస్థానంలో సాంస్కృతిక కార్యక్రమాలు






శ్రీశైలం జులై 30 వార్త సాక్ష్యం

శ్రీశైల పుణ్యక్షేత్రంలో గురువారం గాయత్రి, బృందం, ప్రొద్దుటూరు, కడపజిల్లా వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఆలయ అధికారుల పర్యవేక్షణలో దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద రోజు సాయంకాలం నుండి ఈ నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహిస్తారు వినాయక కౌత్వం, ఓం నమ:శివాయ, శివతాండవం, తాండవ గణపతిం, దేవిస్తుతి, శంకరశశిధర తదితర గీతాలకు, అష్టకాలకు శ్రీనిఖ, సాత్వికశ్రీ, అమృత, లోకేశ్వరి తదిత ్రులు నృత్యప్రదర్శన చేయనున్నారు. ఈ నిత్య కళారా ధనలో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడు తున్నాయి. స్వామి అమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు

# విధుల నిర్వహణలో నిర్లక్ష్యానికి తావివ్వొద్దు

**-జిల్లాజాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్**

**-ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ**

ఆత్మకూరు జూలై 30 వార్త సాక్ష్యం





నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గురువారం ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణతో పాటు పరిసర ప్రాంతాల పరిశుభ్రతను పరిశీలించారు. కార్యాలయ ప్రాంగణాన్ని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా, పరిశుభ్రమైన వాతా వరణంతో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో రెవెన్యూ పరిపాలన, రీ-సర్వే పెండింగ్ అంశాలు, ప్రజలకు అందిస్తున్న సేవల పురోగతిపై ఆత్మకూరు ఆర్డీవో, వెంకట శివ ఆత్మకూరు తహసీల్దార్ రత్న రాధిక, కొత్తపల్లి తహసీల్దార్, ఉమారాణి డీఐఓఎస్ ఆత్మకూరు తదితర అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు సంబంధించిన ప్రతి దరఖాస్తును ప్రభుత్వం నిర్దేశించిన సేవా ప్రమాణాల గడువులోనే పరిష్కరించాలని సూచించారు. బియాండ్ ఎస్ఎల్ఏ కేసులు ఏవీ ఉండకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. విధుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం, జాప్యానికి తావివ్వకుండా బాధ్యతా యుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు రీ-సర్వే పెండింగ్ అంశాలను ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ నిర్ణీత గడువులో పూర్తి చేయాలని, ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించే దిశగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ సూచించారు

# శ్రీ శైలంలో దుకాణ దారులతో సమావేశం





**-ఆలయ ధర్మకర్త మండలి చైర్మన్ పోతు గుంట రమేష్ నాయుడు**

శ్రీశైలం జూలై 30 వార్త సాక్ష్యం

ప్రజల వద్దకే సమస్యల పరిష్కారం' అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లుగా ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతుగుంట రమేష్నాయుడు అన్నారు. ఇందులో భాగంగా క్షేత్రపరిధిలో పలుచోట్ల స్వయంగా వెళ్లి అక్కడి స్థానికులను కలిసి సమస్యలను తెలుసుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులతో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. దేవస్థానం అధికారులతో కలిసి స్థానిక దుకాణదారులతోసమావేశమయ్యారు. సిద్ధిరామప్ప వాణిజ్య సముదాయం లో నిర్వహించిన సమావేశంలోఈ సందర్భంగా దుకాణదారులు వారి సమస్యలను ధర్మకర్తల మండలి అధ్యక్షుల పోతు గుంట రమేష్ నాయుడుకు విన్నవించుకున్నారు. వెంటనే స్పందించిన ధర్మకర్తల మండలి అధ్యక్షుల అక్కడిక్కడే సంబంధిత అధికారులకు పలు ఆదేశాలు ఇచ్చారు. ముఖ్యంగా సిద్ధిరామప్ప వాణిజ్య సముదాయంలో పారిశుద్ధ్యనిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, వాణిజ్య సముదాయం చుట్టూ ప్రహరిత రహాలో చైన్‌లింక్ మెష్ ఏర్పాటు, మురుగునీటి పారుదల మొదలైన అంశాల గురించి దుకాణదారులు అధ్యక్షుల వారి దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ధర్మకర్తల మండలి అధ్యక్షులు అధికారులతో మాట్లాడుతూ సమస్యల పరిష్కరానికి ఎటువంటి ఆలస్యం లేకుండా తగు చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా దుకాణ సముదాయంలో పారిశుద్ధ్య నిర్వహణను మరింతగా మెరుగుపరచాలన్నారు. సంబంధిత విభాగాల వారు రోజువారిగా పరిశీలన చేస్తూ పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని పారిశుద్ధ్య విభాగాన్ని ఆదేశించారు. మూడుషిష్టులలో తగినంత భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేయాలని ముఖ్యభద్రతాధికారికి సూచించారు. వాణిజ్య సముదాయం చుట్టూ చైన్‌లింక్ మెష్ ఏర్పాటుకు అంచనాలను రూపొందించాలని ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. వాణిజ్య సముదాయం సమీపంలో మురుగునీటి పారుదల వ్యవస్థకు అవసరమైన మరమ్మతులను వెంటనే చేయాలని కూడా ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమములో పారిశుద్ధ్య విభాగపు సహాయ కార్యనిర్వహణాధికారి బి.మల్లికార్జునరెడ్డి, రెవిన్యూ విభాగపు సహాయ కార్యనిర్వహణాధికారి సి. హెచ్. శ్రీనివాసరెడ్డి, పర్యవేక్షకులు డి. రాధాకృష్ణ, యం. శ్రీనివాసరావు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు

# శ్రీశైల దేవస్థానం వైద్యశాలలో రక్తదాన శిబిరం





**-రక్తదాన శిబిరాన్ని పర్యవేక్షణ చేసిన ఆలయ ధర్మకర్త మండలి చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు**

శ్రీశైలం జూలై 30 వార్త సాక్ష్యం

కర్నూలు ప్రభుత్వ జనరల్ వైద్యశాల మరియు శ్రీ స్వామి వివేకానంద యూత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిర కార్యక్రమాన్ని ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతుగుంట రమేష్నాయుడు గురువారం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.

ఈ,సందర్భంగా ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతుగుంట రమేష్నాయుడు మాట్లాడుతూ కర్నూలు ప్రభుత్వ జనరల్ వైద్యశాల మరియు శ్రీస్వామి వివేకానంద యూత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిర కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం ఎంతో గొప్ప విషయమన్నారు.ఒకరు చేసే రక్తదానం మరొకరికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. రక్త దానం చేసిన ప్రతి రక్తపు చుక్క ఎన్నో ప్రాణాలను కాపాడే శక్తిని కలిగి ఉంటుందన్నారు. అలాగే దీర్ఘకాలిక వ్యాధుల చికిత్స పొందేవారికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ రక్తదాన శిబిరంలో 115 మందికిపైగా స్వచ్ఛందంగా రక్తదానం చేశారని కొనియాడారు రక్తదానం చేసిన యువకులకు పండ్లు, పండ్ల జ్యూస్ లు అందించడం జరిగిందని అన్నారు ఆ తరువాత రక్తదానం చేసిన వారికి ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. రక్తదాన శిబిర కార్యక్రమానికి సహకరించిన దేవస్థానం అధికారులకు, స్థానిక ప్రజలకు, నిర్వహకులు మైలపల్లి చెన్నకేశవులు,చదువుల శ్రీను కృతజ్ఞతలు తెలిపారు

### లిక్కర్ స్కామ్‌లో కీలక పరిణామం

## లొంగిపోతానంటూ సైఫ్ పిటిషన్

**-ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో ఏ-10గా ఉన్న సైఫ్ అహ్మద్**

**-కేసు నమోదైన తర్వాత విదేశాలకు పారిపోయిన సైఫ్**

**-లొంగిపోతానంటూ తాజాగా విజయవాడ ఏసీబీ కోర్టులో పిటిషన్**



జూలై 30 వార్త సాక్ష్యం

ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసు విచారణలో అత్యంత కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసు నమోదు అయిన తర్వాత విదేశాలకు పరారైన పదో నిందితుడు (ఏ-10) సైఫ్ అహ్మద్ విజయవాడ ఏసీబీ ప్రత్యేక కోర్టును ఆశ్రయించారు. న్యాయస్థానం ఎదుట లొంగిపోయేందుకు అనుమతించాలని కోరుతూ ఆయన తాజాగా పిటిషన్ దాఖలు చేశారు.ఈ కేసులో ప్రధాన నిందితుల్లో ఒకరైన రాజ్ కెసిరెడ్డికి సైఫ్ అహ్మద్ అత్యంత కీలక అనుచరుడిగా ఉన్నట్లు సమాచారం. లిక్కర్ స్కామ్‌కు సంబంధించిన కోట్ల రూపాయల అక్రమ నగదు లావాదేవీలు, హవాలా వ్యవహారాల్లో సైఫ్ కీలక పాత్ర పోషించాడని సిట్ అధికారులు తమ దర్యాప్తులో ఆధారాలు సేకరించారు.కేసు నమోదు కాగానే విదేశాలకు పారిపోయిన సైఫ్ అహ్మద్ కోసం పోలీసులు, సిట్ అధికారులు విస్తృతంగా గాలిస్తున్న తరుణంలో... ఆయనే స్వయంగా ఏసీబీ కోర్టులో లొంగిపోతానంటూ పిటిషన్ వేయడం ఈ కేసు విచారణలో ప్రాధాన్యత సంతరించుకుంది. సైఫ్ లొంగిపోతే ఈ స్కామ్ వెనుక ఉన్న మరికొందరి పాత్ర, నగదు మళ్లింపు వివరాలు బయటకు వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు.

## భారీ వర్షాలు.. నిర్మల్, ఆసిఫాబాద్ జిల్లాల్లో బడులకు సెలవు.. జంపన్నవాగులో భక్తుడు గల్లంతు!

**-వాయుగుండం కారణంగా ఉత్తర తెలంగాణలో కుండపోత వర్షాలు**

**-ఉప్పొంగి ప్రవహిస్తున్న వాగులు, వంకలు**

**-మేడారంలో ఉగ్రరూపం దాల్చిన జంపన్న వాగు**



జూలై 30 వార్త సాక్ష్యం

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా, ఉత్తర తెలంగాణను కుండపోత వర్షాలు ముంచెత్తుతున్నాయి. గత 48 గంటలుగా వీడని వానలతో వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తుండటంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయ మయ్యాయి. పలు గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోవడంతో ప్రజల సాధారణ జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది. పరిస్థితి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ హరిత ఈరోజు జిల్లాల్లోని అన్ని పాఠశాలలు, విద్యాసంస్థలకు సెలవు ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ములుగు జిల్లా కన్నాయిగూడెంలో అత్యధికంగా వర్షపాతం నమోదు కావడంతో అధికారులు వరద బాధితుల కోసం అత్యవసర పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు.మరోవైపు, ప్రముఖ పుణ్యక్షేత్రమైన ములుగు జిల్లా మేడారంలో జంపన్న వాగు ఉగ్రరూపం దాల్చింది. ఈ క్రమంలో స్నానానికి దిగిన ఘట్‌కేసర్‌కు చెందిన ఓ భక్తుడు నీటి ఉద్ధృతికి కొట్టుకుపోయి గల్లంతయ్యాడు. సమాచారం అందుకున్న సహాయక బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. నదీ పరీవాహక, వాగుల ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

## ప్రజా హక్కుల పోరాటానికి చలో ఢిల్లీ పిలుపు

బాపట్ల జూలై 30 వార్త సాక్ష్యం



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా సెప్టెంబర్ 1న నిర్వహించే "చలో ఢిల్లీ -- మార్పు అవసరం" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఐ బాపట్ల జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చలో ఢిల్లీ ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఆగస్టు 6 నుంచి 15 వరకు పాదయాత్రలు, ఆగస్టు 17 నుంచి 28 వరకు ప్రజాసంఘాలతో ప్రచార కార్యక్రమాలు నిర్వహించి, సెప్టెంబర్ 1న ఢిల్లీలో జరిగే ఆందోళనలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ధరల పెరుగుదల నియంత్రణ, అందరికీ విద్య, వైద్యం అందుబాటులోకి తేవడం, పంటలకు చట్టబద్ధ కనీస మద్దతు ధర, బ్యాలెట్ పేపర్ విధానంలో ఎన్నికల నిర్వహణ, ప్రజాస్వామ్య పరిరక్షణ, యువతకు ఉద్యోగాలు, మహిళా రిజర్వేషన్ల అమలు, కార్మిక హక్కుల రక్షణ, దళితులు, ఆదివాసీలపై దాడులను అరికట్టడం వంటి డిమాండ్ల సాధన కోసం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు మేకల బిజిలిబాబు, చీరాల సూర్యనారాయణరెడ్డి, దాసి నాగేశ్వరరావు, అట్లా పోలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

VARTHAA SAKSHAMU RNI Title Code: APTEL/25/A5153
వార్త సాక్ష్యం తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR
శుక్రవారం 31 జూలై 2026

## సాయి కృష్ణ అదృశ్యం కేసు.. విజయవాడ కోర్టుకు సీఐ నాగరాజు

-సుప్రీంకోర్టు ఆదేశాలతో నాగరాజును కోర్టులో ప్రవేశపెట్టిన పోలీసులు
-రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి విజయవాడ కోర్టుకు తీసుకొచ్చిన పోలీసులు



జులై 30 వార్త సాక్ష్యం

కోర్టు ప్రక్రియ పూర్తయిన వెంటనే కస్టడీలోకి తీసుకోనున్న అధికారులు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన సాయి కృష్ణ అదృశ్యం కేసులో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కీలక ముందడుగు వేశారు. రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో రిమాండ్ ఖైదీగా ఉన్న ఈ కేసులోని ప్రధాన నిందితుడు (A-1) సీఐ నాగరాజును పోలీసులు ఈరోజు విజయవాడ కోర్టులో ప్రవేశపెట్టారు.జైలు అధికారుల నుంచి నాగరాజును కస్టడీకి తీసుకున్న పోలీసులు నేరుగా న్యాయస్థానానికి తీసుకొచ్చారు. అయితే రెగ్యులర్ న్యాయమూర్తి సెలవులో ఉండటంతో, సీబీసీఐడీ అధికారులు నిందితుడిని ఇన్‌ఛార్జి న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. న్యాయస్థానం ప్రక్రియ పూర్తయిన వెంటనే నాగరాజును తమ కస్టడీకి తీసుకుని, సాయి కృష్ణ అదృశ్యం వెనుక ఉన్న అసలు నిజాలు, ఇతర వివరాలను రాబట్టేందుకు విచారించనున్నారు.

## తిరుమల భక్తులకు బిగ్ అలర్ట్: సర్వదర్శనానికి ఎన్ని గంటల సమయం పడుతుందంటే..!

-తిరుమలలో భారీగా పెరిగిన భక్తుల రద్దీ
-శ్రీవారి సర్వదర్శనానికి 12 గంటల సమయం
-నిండిపోయిన వైకుంఠం క్యూ కాంప్లెక్స్ కంపార్ట్‌మెంట్లు
-నిన్న శ్రీవారిని దర్శించుకున్న 74,471 మంది భక్తులు
-ఒక్కరోజే రూ.4.68 కోట్లుగా నమోదైన హుండీ ఆదాయం



తిరుమల శ్రీవారి దర్శనానికి భక్తులు భారీగా తరలివస్తున్నారు. దీంతో తిరుమల గిరులు భక్తుల రద్దీతో కిటకిటలాడుతున్నాయి. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని కంపార్ట్‌మెంట్లన్నీ పూర్తిగా నిండిపోవడంతో, టోకెన్లు లేని భక్తులు వెలుపల క్యూలైన్లలో వేచి ఉన్నారు. ప్రస్తుతం శ్రీవారి సర్వదర్శనానికి సుమారు 12 గంటల సమయం పడుతోందని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు వెల్లడించారు. క్యూలైన్లలో గంటల తరబడి వేచి ఉన్న భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టీటీడీ అన్ని ఏర్పాట్లు చేసింది. వారికి నిరంతరాయంగా పాలు, తాగునీరు, అల్పాహారం పంపిణీ చేస్తున్నారు. బుధవారం ఒక్కరోజే స్వామివారిని 74,471 మంది భక్తులు దర్శించుకున్నారు. వీరిలో 31,319 మంది తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు సమర్పించిన కానుకల ద్వారా శ్రీవారి హుండీకి రూ.4.68 కోట్ల ఆదాయం సమకూరినట్లు టీటీడీ వెల్లడించింది.

## గురువులకు అండగా పాఠశాల పూర్వ విద్యార్థి

రెంటచింతలజులై 30 వార్త సాక్ష్యం



ఉన్నత పదవిలో ఉన్నా తనను తీర్చిదిద్దిన గురువులను మరువకుండా, గురు రుణం తీర్చుకుంటూ ఆదర్శంగా నిలుస్తున్నారు మచిలీపట్నం జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో), స్థానిక వైఆర్ఎస్ హైస్కూల్ పూర్వ విద్యార్థి కట్టమూరి చంద్రశేఖరరావు. తనకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయుల పట్ల కృతజ్ఞతాభావంతో గత విద్యా సంవత్సరం నుంచి ప్రతి నెలా రూ.6 వేల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందిస్తూ గురుభక్తిని చాటుతున్నారు. జీవితంలో ఎంత ఉన్నత స్థాయికి ఎదిగినా గురువులను మరువకుండా వారికి అండగా నిలవడం అభినందనీయమని పలువురు ప్రశంసిస్తున్నారు. చంద్రశేఖరరావు చేస్తున్న ఈ సేవ నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తుందని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. ఆయన ఉదారతకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, గురువుల పట్ల చూపుతున్న గౌరవం అందరికీ స్ఫూర్తిదాయకమని కొనియాడింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఏచూరి వెంకట సైదయ్య, ప్రధానోపాధ్యాయులు కొత్త చంద్రశేఖర్, కమిటీ సభ్యులు అప్పిరెడ్డి, మధుబాబు, పల్లెర్ల కేశవరెడ్డితో పాటు ఉపాధ్యాయ బృందం చంద్రశేఖరరావును హృదయపూర్వకంగా అభినందించారు.

## గిట్టుబాటు ధర కోసం పొగాకు రైతుల ఆందోళన.. జాతీయ రహదారి దిగ్బంధం

-గిట్టుబాటు ధర కల్పించాలని పొగాకు రైతుల డిమాండ్
-ప్రకాశం జిల్లాలో జాతీయ రహదారిపై రాస్తారోకో
-టంగుటూరు టోల్‌గేట్ వద్ద బైఠాయించిన అన్నదాతలు
-సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిరసన
-కిలోమీటర్ల మేర నిలిచిపోయిన వాహనాలు

జులై 30 వార్త సాక్ష్యం



వర్జీనియా పొగాకుకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ ప్రకాశం జిల్లా రైతాంగం పెద్ద ఎత్తున ఆందోళన బాట పట్టింది. సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన ఈ నిరసన సెగతో జాతీయ రహదారిపై రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. రైతులు, రైతు సంఘాల నాయకులు భారీ సంఖ్యలో ద్విచక్ర వాహనాలతో ర్యాలీగా తరలివచ్చి, టంగుటూరు టోల్‌ప్లాజా మరియు ముదిగొండ బ్రిడ్జి వద్ద జాతీయ రహదారిని దిగ్బంధించారు. టోల్‌గేట్ వద్ద బైఠాయించిన రైతులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. కష్టపడి పండించిన పంటకు సరైన ధర లభించక తీవ్రంగా నష్టపోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి గిట్టుబాటు ధర కల్పించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళన కారణంగా చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారిపై ఇరువైపులా కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయి, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు అక్కడ భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.

## రైతులకు సాగు పై అధికారులు దిశానిర్దేశం

కొమ్మినేని వారి పాలెం జులై 30 వార్త సాక్ష్యం




వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటల సాగు పద్ధతులు అవలంబించి, తక్కువ నీటితో అధిక లాభాలు పొందే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు సూచించారు. ఆత్మ (ATMA) ప్రకాశం జిల్లా ఆధ్వర్యంలో బల్లికురవ మండలం కొమ్మినేని వారిపాలెం గ్రామంలో రైతులు, మండల వ్యవసాయ సిబ్బంది, ఏపీసీఎన్ఎఫ్ (APCNF) సిబ్బందికి వాతావరణ అనుకూల వ్యవసాయ పద్ధతులపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎల్‌నినో ప్రభావం వల్ల ఏర్పడే వాతావరణ పరిస్థితులు, పంటలపై వాటి ప్రభావం, నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని వరికి ప్రత్యామ్నాయంగా కంది, పెసర, మినుము వంటి అపరాల సాగు, తక్కువ నీటితో సాగు చేసే విధానాలు, ప్రకృతి వ్యవసాయం, వాతావరణ అనుకూల వ్యవసాయ సాంకేతికతలపై రైతులకు అధికారులు సమగ్ర అవగాహన కల్పించారు.జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్. శ్రీనివాసరావు మాట్లాడుతూ, మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవడం ద్వారా రైతులు నష్టాలను తగ్గించుకోవచ్చని తెలిపారు. నీటి వనరులను సమర్థవంతంగా వినియోగిస్తూ ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ (ఆత్మ) రత్న మంజుల, డిపీడీ మాలకొండయ్య, డీఆర్‌సీ శేషమ్మ, దర్శి కేవీకే శాస్త్రవేత్త డా. జి. రమేష్, అద్దంకి ఏడీఏ ఎఫ్రామ్, బీటీఎం శేషారావు, వెటర్నరీ వైద్యురాలు డా. పావని, మండల వ్యవసాయ అధికారి పి. శ్రీనివాసరావు, ఏఈఓలు మౌలాలి, హరిత, మండలంలోని వీఏఏలు, వీహెచ్ఏలు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, గ్రామ నాయకులు మిన్నేకంటి రామారావు, డి. రాధాకృష్ణ, ఇతర ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## ప్రజలకు నాణ్యమైన బియ్యాన్ని అందజేయాలి-జేసీ భావన

బాపట్ల జులై 30 వార్త సాక్ష్యం



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు బహిరంగ మార్కెట్‌లో బియ్యం ధరలను నియంత్రించడంతో పాటు ప్రజలకు నాణ్యమైన బియ్యాన్ని సరసమైన ధరలకు అందుబాటులోకి తీసుకురావడానికి ఆగస్టు 1, 2026 నుంచి మార్కెట్ ఇంటర్వెన్షన్ ప్రోగ్రాం (ఎంఐపీ) అమలు చేయనున్నట్లు బాపట్ల జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఈ పథకం కింద బాపట్ల, చీరాల, రేపల్లె, పర్చూరు, వేమూరు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గుర్తింపు పొందిన విక్రయ కేంద్రాల ద్వారా ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు బియ్యం విక్రయించనున్నారు. సూపర్ ఫైన్, స్టీమ్ రైస్ కిలో రూ.52, రా రైస్ కిలో రూ.50 చొప్పున అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రతి రైస్ కార్డుకు గరిష్ఠంగా 26 కిలోల బియ్యం మాత్రమే మంజూరు చేయనున్నట్లు పేర్కొన్నారు. బియ్యం కొనుగోలు చేయడానికి వినియోగదారులు ఆధార్ కార్డు, రైస్ కార్డు, ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ నంబర్ తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. విక్రయ కేంద్రాల్లో తగిన నిల్వలు, నిర్ణీత ధరల ప్రదర్శన, సరైన తూనికలు, నాణ్యమైన బియ్యం సరఫరా తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు.ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే అధిక ధరలకు విక్రయించడం, నాసిరకం బియ్యం సరఫరా చేయడం లేదా మార్గదర్శకాలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ హెచ్చరించారు. కార్యక్రమాన్ని పౌర సరఫరాల శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తారని తెలిపారు.

## విమానాశ్రయ ప్రారంభోత్సవ సన్నాహాలు

విజయనగరం జులై 30 వార్త సాక్ష్యం



ఉత్తరాంధ్ర అభివృద్ధి చరిత్రలో భోగాపురం అల్లూరి సీతారామరాజు గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు ప్రారంభం నూతన అధ్యాయానికి నాంది పలుకుతుందని మాజీ మంత్రి, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఆగస్టు 1న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా జరగనున్న ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవం విజయవంతం కావడానికి చేపట్టిన ఏర్పాట్లను కూటమి నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. విజయనగరంలో ప్రధానమంత్రి మోదీ పర్యటన ఏర్పాట్లను సమీక్షించిన ఎమ్మెల్యే, దేశాధినేత పర్యటనను విజయవంతం చేయడం ప్రతి కార్యకర్త బాధ్యతగా భావించాలని సూచించారు. కూటమి శ్రేణులు పూర్తి సమన్వయం, ఐక్యతతో పనిచేసి భోగాపురం ప్రారంభోత్సవాన్ని చరిత్రలో నిలిచిపోయేలా నిర్వహించాలని పిలుపునిచ్చారు. పర్యటనకు హాజరయ్యే ప్రజలకు భోజనం, తాగునీరు, వసతి, రవాణా తదితర సౌకర్యాల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని, నిర్వహణలో ఎక్కడా చెడ్డపేరు రాకుండా ప్రతి అంశాన్ని పకడ్బందీగా పర్యవేక్షించాలని అధికారులకు, నాయకులకు ఎమ్మెల్యే సూచించారు. ఉత్తరాంధ్ర ప్రగతికి భోగాపురం ఎయిర్‌పోర్టు కీలక మైలురాయిగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ తో పేద ప్రజల ప్రాణాలకు భరోసా

వేమూరుజులై 30 వార్త సాక్ష్యం



ఆపదలో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ఆర్థిక భరోసాగా నిలుస్తోందని వేమూరు ఎమ్మెల్యే, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు అన్నారు. చుండూరు మండలం వేటపాలెం గ్రామానికి చెందిన అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నారి చుండూరు సుహాన్ష్‌కు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ.4,72,885 విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్‌వోసీ) పత్రాన్ని ఆయన కుటుంబ సభ్యులకు అందజేశారు. ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారికి అవసరమైన ఆర్థిక సాయం కోసం ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకుని వైద్య బిల్లులను సీఎం సహాయనిధి కార్యాలయానికి పంపగా, ప్రభుత్వం వాటిని పరిశీలించి ఎల్‌వోసీ మంజూరు చేసింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో ప్రభుత్వం ప్రజల ఆరోగ్య భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. అత్యవసర వైద్య చికిత్సల సమయంలో సీఎం సహాయనిధి పేద, మధ్యతరగతి కుటుంబాలకు గొప్ప అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. వేమూరు నియోజకవర్గంలోని ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు.ఆర్థిక సాయం మంజూరు చేసిన ప్రభుత్వానికి, ప్రత్యేక చొరవ తీసుకుని సహాయం అందేలా కృషి చేసిన ఎమ్మెల్యే నక్కా ఆనందబాబుకు చిన్నారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

VARTHAA SAKSHAMU
వార్త సాక్ష్యం తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR



# డ్రగ్స్ రహిత యువతే రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది

**-గాంధీచౌక్‌లో 'డ్రగ్స్ వద్దు బిడ్డ' ప్రచార చిత్రారంభం**
**-70 వేల మంది విద్యార్థులకు అవగాహన: ఎస్పీ వకుల్ జిందాల్**
**-డ్రగ్స్ నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యమే విజయమంత్రం**

తెనాలి జులై 30 వార్త సాక్ష్యం

గుంటూరు జిల్లా తెనాలి గాంధీచౌక్‌లో యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా చైతన్యపరిచే లక్ష్యంతో రూపొందిస్తున్న 'డ్రగ్స్ వద్దు బిడ్డ' ప్రచార చిత్రాన్ని రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఘనంగా ప్రారంభించారు. డ్రగ్స్ నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యమే విజయానికి కీలకమని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు ప్రజల సహకారం, ముఖ్యంగా యువత భాగస్వామ్యం అత్యంత అవసరమని రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ, గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పేర్కొన్నారు. తెనాలి గాంధీచౌక్‌లో సినీ దర్శకుడు దిలీప్ రాజా ఆధ్వర్యంలో రూపొందుతున్న 'డ్రగ్స్ వద్దు బిడ్డ' ప్రచార చిత్ర షూటింగ్‌ను గురువారం క్లాప్ కొట్టి ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ మహమ్మారిపై ఉక్కుపాదం మోపుతూ అక్రమ రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటోందన్నారు. గుంటూరు జిల్లాలో ఇప్పటివరకు డ్రగ్స్ కేసుల్లో 450 మందిని అరెస్టు చేసి జైలుకు పంపినట్లు వెల్లడించారు. పాఠశాలలు, కళాశాలల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఇప్పటివరకు 70 వేల మంది విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై



చైతన్యం కల్పించినట్లు తెలిపారు. 'డ్రగ్స్ వద్దు బిడ్డ' ప్రచార చిత్రాన్ని రాష్ట్రవ్యాప్తంగా థియేటర్లు, సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేసి యువతలో మరింత అవగాహన పెంచనున్నట్లు ఎస్పీ తెలిపారు. సినిమాటిక్ రూపంలో అందించే సందేశం యువతపై ప్రభావవంతంగా పనిచేస్తుందని, గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్ర్వ్యాలకు యువత పూర్తిగా దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో, ముఖ్యంగా గుంటూరు జిల్లాలో గంజాయి వినియోగం గణనీయంగా తగ్గడం సానుకూల పరిణామమని పేర్కొన్నారు. రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ మాట్లాడుతూ, జిల్లాలో డ్రగ్స్ నిర్మూలన కోసం క్షేత్రస్థాయిలో నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్‌ను అభినందించారు. యువతకు సులభంగా చేరే విధంగా ప్రచార చిత్రం రూపొందించడం అభినందనీయమైన ప్రయత్న మన్నారు. ఒకసారి డ్రగ్స్‌కు బానిసైతే ఆ అలవాటు నుంచి బయటపడటం అత్యంత కష్టమని, ముఖ్యంగా విద్యార్థులు, యువతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. "డ్రగ్స్ అంటే నో" అనే భావన ప్రతి యువకుడి జీవన విధానంగా మారాలని, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి యువతే ప్రధాన శక్తి అని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వం డ్రగ్స్ నిర్మూలనపై నిరంతర పోరాటం కొనసాగిస్తోందని, సీనియర్ సినీ నటీనటులతో రూపొందుతున్న 'డ్రగ్స్ వద్దు బిడ్డ' ప్రచార చిత్రం రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో చైతన్యం పెంచి మాదకద్రవ్యాల నిర్మూలనకు బలమైన వేదికగా నిలవాలని ఆకాంక్షించారు.

# గ్రామాల్లో పోలీసుల ముమ్మర తనిఖీలు

సత్తెనపల్లి జులై 30 వార్త సాక్ష్యం

రానున్న స్థానిక సంస్థల (బాడీ) ఎన్నికల నేపథ్యంలో పల్నాడు జిల్లా పోలీసులు అప్రమత్తమయ్యారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సత్తెనపల్లి డీఎస్పీ పర్యవేక్షణలో సత్తెనపల్లి రూరల్ మండలం పాకాలపాడు గ్రామంలో గురువారం సుమారు 100 మంది పోలీసులతో విస్తృతంగా కార్డన్ సెర్చ్ నిర్వహించారు. గ్రామంలోని ప్రతి వీధిని తనిఖీ చేస్తూ అనుమానితులను, వాహనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సత్తెనపల్లి రూరల్ సీఐ ఎం. హైమారావు మాట్లాడుతూ, తనిఖీల్లో సరైన పత్రాలు లేని 25 వాహనాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. సంబంధిత పత్రాలు సమర్పించిన తర్వాత వాహనాలను తిరిగి అప్పగిస్తామని, లేనిపక్షంలో కోర్టుకు అప్పగిస్తామని స్పష్టం చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజల సహకారం అవసరమని, ప్రతి ఓటరు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఎలాంటి గొడవలు, అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా పోలీసులకు సహకరించాలని కోరారు. గతంలో శాంతిభద్రతలకు భంగం కలిగించిన వారిపై కేసులు నమోదు చేసి, అవసరమైన చోట రౌడీషీట్లు కూడా తెరిచినట్లు గుర్తు చేశారు. చిన్నచిన్న గొడవలు యువత భవిష్యత్తును దెబ్బతీసే అవకాశముందని హెచ్చరించారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్, సీటుబెల్ట్ ధరించాలని, యువత గంజాయి, మద్యం వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు.



అలాగే సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గుర్తు తెలియని వ్యక్తులు పంపే లింకులు, అనధికార వెబ్‌సైట్లు ఓపెన్ చేయవద్దని హెచ్చరించారు. అలాంటి లింకులు తెరిస్తే బ్యాంకు ఖాతాల్లోని నగదు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. గ్రామస్తులు రాత్రివేళల్లో పొలాల్లోని విద్యుత్ మోటార్లు, విద్యుత్ వైర్ల చోరీలు జరుగుతున్నాయని సీఐ దృష్టికి తీసుకురాగా, రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను మరింత ముమ్మరం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి సబ్‌డివిజన్ పరిధిలోని సీఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వర్షంలోనూ గడపగడపకు అరవింద బాబు

**-నరసరావుపేటలో డోర్ టు డోర్ ప్రచారానికి ఎమ్మెల్యే శ్రీకారం**
**-మెగా డీఎస్సీపై వైసీపీ దుష్ప్రచారం మానుకోవాలని హితవు**

నరసరావుపేట, జులై 30 వార్త సాక్ష్యం

నరసరావుపేటలో కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఇంటింటికీ తిరిగి ప్రజలను కలిశారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ లబ్ధిదారుల సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ చేపట్టిన కూటమి ప్రభుత్వంపై వైసీపీ దుష్ప్రచారం చేయడం మానుకోవాలని ఆయన విమర్శించారు. గత రెండేళ్లలో నరసరావుపేట నియోజకవర్గంలో రూ.666 కోట్ల విలువైన సంక్షేమ పథకాలు అమలైనట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న 'రెండేళ్ల నమ్మకం -- సంక్షేమం, అభివృద్ధి' డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమంలో భాగంగా నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు గురువారం పట్టణంలోని 31వ వార్డులోని పాటూరి శివాలయం పరిసర ప్రాంతాల్లో ఇంటింటికీ తిరిగి ప్రజలను కలిశారు. వర్షం కురుస్తున్నప్పటికీ ప్రచారాన్ని కొనసాగిస్తూ ప్రతి ఇంటి గడప తట్టి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి వారికి పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకుని, సమస్యలను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని చెప్పారు. మెగా డీఎస్సీపై వైసీపీ చేస్తున్న విమర్శలు పూర్తిగా నిరాధారమని ఆయన పేర్కొన్నారు. గత ఐదేళ్లలో ఒక్క ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగాన్ని కూడా భర్తీ చేయని వైసీపీ, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం చేపట్టిన 16,347 ఉపాధ్యాయ పోస్టుల మెగా డీఎస్సీ నియామకాలను చూసి అసత్య ప్రచారానికి దిగుతోందని ఆరోపించారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్ సిలిండర్, ఉచిత బస్సు ప్రయాణం, వాహనమిత్ర, సీఎం రిలీఫ్ ఫండ్ వంటి పథకాల ద్వారా ప్రజలకు విస్తృత స్థాయిలో లబ్ధి చేకూరిందని ఎమ్మెల్యే తెలిపారు. నరసరావుపేట నియోజక వర్గంలోనే గత రెండేళ్లలో సుమారు రూ.666 కోట్ల విలువైన సంక్షేమ పథకాలు అమలైనట్లు వెల్లడిం చారు. డోర్ టు డోర్ కార్యక్రమంలో ప్రతి ఇంటిని సందర్శిస్తూ పథకాలు అందని అర్హులను గుర్తిస్తున్నామని చెప్పారు. వెయ్యి మందిలో ఒక్క అర్హుడికి కూడా సంక్షేమ పథకం అందకపోయినా వెంటనే సచివాలయ సిబ్బంది, జిల్లా యంత్రాంగం, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే రోడ్లు, కాలువలు తదితర మౌలిక సదుపాయాలకు సంబంధించిన సమస్యలను కూడా గుర్తించి పరిష్కరిస్తామని పేర్కొన్నారు. కొన్ని సందర్భాల్లో విద్యుత్ మీటర్ రీడింగ్ వంటి సాంకేతిక కారణాలతో అర్హులైన పేద, మధ్యతరగతి



కుటుంబాలకు కొన్ని పథకాలు అందడం లేదని, అలాంటి సమస్యలను వెంటనే పరిష్కరించి 'తల్లికి వందనం' సహా అన్ని పథకాలు అర్హులందరికీ చేరేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మార్గదర్శకత్వంలో పీ-4 విధానం, అన్న క్యాంటీన్ల బలోపేతం, పాఠశాలలకు క్రీడా సామగ్రి, స్టడీ మెటీరియల్, మధ్యాహ్న భోజన పథకం, యూనిఫాంల పంపిణీ వంటి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలవుతున్నాయని చెప్పారు. జూలై 27న ప్రారంభమైన ఈ డోర్ టు డోర్ కార్యక్రమంలో ఇప్పటికే 34, 33, 32, 31వ వార్డుల్లో ప్రచారం పూర్తయిందని, శుక్రవారం 30వ వార్డులో కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజల వద్దకు నేరుగా వెళ్లడం ద్వారా ప్రభుత్వ పనితీరులో ఉన్న లోటుపాట్లను గుర్తించి వెంటనే సరిదిద్దే అవకాశం లభిస్తోందన్నారు. తాను ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ, ప్రస్తుతం అధికారంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని డాక్టర్ చదలవాడ అరవింద బాబు పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రకటించిన ప్రతి సంక్షేమ పథకం అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా నిరంతరం పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు.

# పారిశుద్ధ్యంపై సమీక్ష



బల్లికురవ జులై 30 వార్త సాక్ష్యం

గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ, గ్రామపంచాయతీ పరిపాలనను మరింత మెరుగుపర్చాలని అద్దంకి డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి పావులూరి ఉమాదేవి అధికారులకు ఆదేశించారు. బల్లికురవ మండలం కే.రాజుపాలెం గ్రామపంచాయతీతో పాటు వేమవరం స్వర్ణ గ్రామాన్ని ఆమె తనిఖీ చేసి పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. కే.రాజు పాలెం గ్రామపంచాయతీలోని ఎస్‌డబ్ల్యూపీసీ (SWPC) షెడ్‌ను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావడంతో పాటు వర్మీ కంపోస్ట్ తయారీని ప్రారంభించాలని సూచించారు. గ్రామ ప్రజలకు తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించే విధానంపై విస్తృత అవగాహన కల్పించాలని, ఐవీఆర్ఎస్ (IVRS) కాల్స్ వినియోగంపై ప్రజలకు సమాచారం అందించాలని ఆదేశించారు. అలాగే గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించిన ఆమె, అన్ని రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించి సక్రమంగా నిర్వహించాలని సూచించారు. స్వచ్ఛ రథం గ్రామానికి వచ్చినప్పుడు పొడి చెత్తను అందజేసి నిత్యావసర వస్తువులు పొందే అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని, ఇంటి పన్నులు, ఇతర పన్నులను సకాలంలో చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం వేమవరం స్వర్ణ గ్రామాన్ని సందర్శించి సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. రికార్డుల నిర్వహణ, పారిశుద్ధ్య కార్యక్రమాల అమలు, సేవల నాణ్యతపై సమీక్షించి అన్ని రికార్డులను నిరంతరం నవీకరిస్తూ ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పనిచేయాలని ఆదేశించారు. ఈ తనిఖీల్లో కే.రాజుపాలెం ప్రత్యేక అధికారి, పంచాయతీ డెవలప్‌మెంట్ అధికారి, డిప్యూటీ ఎంపీడీవోలు (పీఆర్‌అండ్‌ఆర్‌డీ, ఎంఎస్‌జీవో), వేమవరం స్వర్ణ గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డాక్యుమెంట్ రైటర్ల నిరసన



బాపట్ల జులై 30 వార్త సాక్ష్యం

రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెం.396ను వెంటనే రద్దు చేసి, రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల (ఆర్ఎస్‌కే) ఏర్పాటు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డాక్యుమెంట్ రైటర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ ఉపాధికి భంగం కలిగించే నిర్ణయాలను వ్యతిరేకిస్తూ బాపట్ల ఆర్వో కార్యాలయం ఎదుట బాపట్ల దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం 11వ రోజూ పెన్‌డౌన్ నిరసన కొనసాగించారు. ఈ సందర్భంగా సంఘ ప్రతినిధి ఉప్పాల పూర్ణచంద్రరావు మాట్లాడుతూ, పబ్లిక్--ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) విధానంలో రిజిస్ట్రేషన్ సేవలను అందించడం వల్ల ప్రజల ఆస్తులకు సంబంధించిన కీలక సమాచారం ప్రైవేట్ వ్యక్తుల చేతికి వెళ్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విధానం ప్రజల భద్రతతో పాటు డాక్యుమెంట్ రైటర్ల జీవనోపాధిపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందని అన్నారు. ప్రభుత్వం వెంటనే జీవో 396ను రద్దు చేసి, ఆర్ఎస్‌కే కేంద్రాల ఏర్పాటును నిలిపివేయడంతో పాటు ప్రస్తుతం ఉన్న డాక్యుమెంట్ రైటర్ల లైసెన్సులను యథావిధిగా కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బాపట్ల డాక్యుమెంట్ రైటర్ల సంఘం అధ్యక్షుడు కారుమూరి నారాయణరావు (బుజ్జి), ఉపాధ్యక్షుడు పి. నరసింహారావు, ప్రధాన కార్యదర్శి తిమ్మిడి కొండల రావు, సంయుక్త కార్యదర్శి తుళ్లూరు సంతోష్ గోకుల్ గుప్తా, ఖజాంచి విగ్రహాల శ్రీనివాసరావు, సభ్యులు ఉప్పాల పూర్ణచంద్రరావు, రాంబాబు, నూనె శ్రీనివాసరావు, పాశం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికుల ధర్నా

బాపట్ల జులై 30 వార్త సాక్ష్యం



బాపట్ల జిల్లా లోని కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికుల సమస్యల పరిష్కారం, కనీస వేతనం రూ.26 వేల అమలు, సమాన పనికి సమాన వేతనం, పెండింగ్ వేతనాల చెల్లింపు, పంచాయతీ కార్మికులకు సంబంధించిన జీవోలు అమలు, మున్సిపల్ ప్రైవేటీకరణ జీవోలు రద్దు తదితర డిమాండ్లతో సీఐటీయూ ఆధ్వర్యంలో బాపట్ల కలెక్టరేట్ వద్ద గురువారం మహాధర్నా నిర్వహించారు. అధికారులు తొలుత వినతి పత్రం స్వీకరించకపోవడంతో కార్మికులు కలెక్టరేట్‌లోకి వెళ్లేందుకు యత్నించగా స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. అనంతరం జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్మికుల సమస్యలపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి, ముఖ్యంగా పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాల చెల్లింపుతో పాటు జిల్లా పరిధిలోని ఇతర సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ ధర్నాలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం. వసంతరావు, ప్రధాన కార్యదర్శి ఎన్. బాబురావు, ఇతర కార్మిక సంఘాల నాయకులు, వివిధ శాఖలకు చెందిన కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికులు పాల్గొన్నారు.

VARTHAA SAKSHAMU RNI Title Code: APTEL/25/A5153
వార్త సాక్ష్యం తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR

# బిజినెస్

## మోదీ రూ.151 లక్షల కోట్లు అప్పు చేశారు: సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్, జులై 30 : ప్రధానమంత్రి నరేంద్రమోదీ అప్పులు ఎక్కువగా చేశారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. అందరూ ప్రధాన మంత్రుల కంటే మోదీ అప్పులు ఎక్కువ చేశారని తెలిపారు. గురువారం ఎంసీహెచ్‌ఆర్డీలో సీఎం మీడియాతో మాట్లాడారు. స్వాతంత్ర్యం నుంచి 2014 వరకూ రూ.51లక్షల కోట్ల అప్పు ఉందని వివరించారు. 2014 నుంచి ఇప్పటివరకు ప్రధాని రూ.151లక్షల కోట్ల అప్పులు చేశారని తెలిపారు. విమర్శలు గుర్తు చేసుకుంటూ ఉంటే మనం మనుగడ సాధించలేమని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

**రామచందర్ రావుకి సీఎం రేవంత్‌రెడ్డి కౌంటర్..**

బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రామచందర్ రావుకి సీఎం రేవంత్‌రెడ్డి కౌంటర్ ఇచ్చారు. విద్యావ్యవస్థ తమ హయాంలో బలపడిందని తెలిపారు. 28వ స్థానంలో ఉన్న మన రాష్ట్రం ఇప్పుడు దేశంలో 18వ స్థానానికి చేరిందని వ్యాఖ్యానించారు. తాను ఎందుకు రాజీనామా చేయాలని ప్రశ్నించారు. విద్యాశాఖకు మంత్రి లేరని.. తాను రాజీనామా చేయాలని ప్రతిపక్షాల నేతలు అంటున్నారని అన్నారు. విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్, లంచ్, స్నాక్స్ పెట్టినందుకు రాజీనామా చేయాలా అని ప్రశ్నించారు. తాను కూడా మెలకువలు నేర్చుకోవడానికి హార్వర్డ్ వెళ్లానని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు.

## గూగుల్‌ను అధిగమించిన మైక్రోసాఫ్ట్.. ఏఐ సూపర్ యాప్ గురించి సత్య నాదెళ్ల ఏమన్నారంటే




మైక్రోసాఫ్ట్ మరోసారి అంచనాలను మించి ఆర్థిక ఫలితాలు నమోదు చేసింది. 2026 ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో కంపెనీ 90 బిలియన్ డాలర్ల (దాదాపు రూ. 8.6 లక్షల కోట్లు) ఆదాయం నమోదు చేసింది. క్లౌడ్, కృత్రిమ మేధ సేవలే ప్రధాన వృద్ధి ఇంజిన్‌గా నిలిచాయి. ముఖ్యంగా అజుర్ క్లౌడ్ సేవల ఆదాయం 43 శాతం పెరిగింది. క్లౌడ్ వ్యాపారంలో గూగుల్‌ను మైక్రోసాఫ్ట్ వెనక్కి నెట్టిందని కంపెనీ వెల్లడించింది. ఈ సందర్భంగా మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల కీలక ప్రకటన చేశారు. ఈ ఏడాది చివర్లో ఏఐ ఆధారిత 'కో పైలెట్ సూపర్ యాప్'ను విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఈ సూపర్ యాప్ ద్వారా చాట్, కోడింగ్, కార్యాలయ సహకార టూల్స్, ఆటోమేటెడ్ ఏఐ ఏజెంట్లు వంటి అనేక సేవలను ఒకే వేదికపై అందించనున్నారు. వినియోగదారులతో పాటు వ్యాపార సంస్థల అవసరాలను కూడా తీర్చేలా ఈ యాప్‌ను రూపొందిస్తున్నట్లు చెప్పారుకాగా, మైక్రోసాఫ్ట్‌కు 2026 ఒక రికార్డు స్థాయి ఆర్థిక సంవత్సరం అని సత్య నాదెళ్ల పేర్కొన్నారు . కంపెనీ వార్షిక ఆదాయం 331 బిలియన్ డాలర్లను దాటిందని తెలిపారు. అందులో మొత్తం క్లౌడ్ వ్యాపారం ద్వారా 214 బిలియన్ డాలర్ల ఆదాయం వచ్చిందని వెల్లడించారు. మైక్రోసాఫ్ట్ ప్రధాన క్లౌడ్ వ్యాపారమైన అజూర్, తొలిసారిగా 100 బిలియన్ డాలర్ల ఆదాయాన్ని ఆర్జించిందన్నారు.

## పండుగల సీజన్‌కు ముందే యెజ్డీ కొత్త బైక్‌లు.. 'అన్‌టేమ్డ్ ట్రినిటీ' శ్రేణి ఆవిష్కరణ




పండుగల సీజన్‌ను లక్ష్యంగా చేసుకుని జావా యెజ్డీ మోటార్‌సైకిల్స్ కొత్త 2026 యెజ్డీ 'అన్‌టేమ్డ్ ట్రినిటీ' శ్రేణిని విడుదల చేసింది. ఓనమ్ పండుగను పురస్కరించుకుని కేరళ నుంచి ఈ కొత్త మోడళ్లను మార్కెట్‌లోకి తీసుకొచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా 20 కొత్త టచ్‌పాయింట్లను ప్రారంభించింది. దీంతో దేశవ్యాప్తంగా డీలర్ నెట్‌వర్క్‌ను ఈ ఏడాదిలో 500 కేంద్రాలకు, 2028 ఆర్థిక సంవత్సరం నాటికి 700 టచ్‌పాయింట్లకు విస్తరించాలనే లక్ష్యాన్ని కంపెనీ ప్రకటించింది. ఈ కొత్త శ్రేణిలో యెజ్డీ అడ్వెంచర్, రోడ్‌స్టర్, స్క్రాంబ్లర్ మోడళ్లను కొత్త రంగులు, అప్‌డేట్లతో అందుబాటులోకి తీసుకొచ్చింది. ముఖ్యంగా యెజ్డీ అడ్వెంచర్‌కు వినియోగదారులు చాలా కాలంగా ఎదురుచూస్తున్న ఫ్యాక్టరీ ఫిటెడ్ ట్యూబ్‌లెస్ క్రాస్-స్పోక్ వీల్స్‌ను తొలిసారి అందించింది. సంప్రదాయ స్పోక్ వీల్స్ బలాన్ని, ట్యూబ్‌లెస్ టైర్ల సౌకర్యాన్ని ఒకేసారి అందించేలా ఈ వీల్స్‌ను రూపొందించినట్లు కంపెనీ తెలిపింది. ఌయెజ్డీ అడ్వెంచర్ 'యెల్లో ఫాల్కన్' వేరియంట్‌లో 334 సీసీ లిక్విడ్ కూల్డ్ ఆల్ఫా2 ఇంజిన్ ఉంది. ఇది 29.6 హెచ్‌పీ శక్తి, 29.9 ఎన్‌ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ట్రాక్షన్ కంట్రోల్‌తో పాటు రోడ్, రైన్, ఆఫ్‌రోడ్ అనే మూడు ఏబీఎస్ మోడ్‌లు ఉన్నాయి. సాధారణ స్పోక్ వీల్స్ మోడల్ ధర రూ.2,12 ,969 కాగా, ట్యూబ్‌లెస్ క్రాస్-స్పోక్ వీల్స్‌తో కూడిన మోడల్ ధర రూ.2,32,969 (ఎక్స్‌షోరూమ్). యెజ్డీ రోడ్‌స్టర్ 'గ్రీన్ మాంబా' కొత్త మ్యాట్ గ్రీన్ పెయింట్, అరబికా బ్రౌన్ సీటు, కాపర్ డెకల్స్‌తో ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. ఇందులో కూడా 334 సీసీ లిక్విడ్ కూల్డ్ ఆల్ఫా2 ఇంజిన్‌తో పాటు 6-స్పీడ్ గేర్‌బాక్స్, అసిస్ట్, స్లిప్పర్ క్లచ్‌ను అందించారు. ఈ మోడల్ ధర రూ.2,05,969గా నిర్ణయించారు. యెజ్డీ స్క్రాంబ్లర్ 'గ్రే పాంథర్' మెటాలిక్ గ్రే రంగు, బ్రౌన్ రిబ్డ్ సీటు, ట్యాంక్ ప్యాడ్‌లతో కొత్త రూపంలో వచ్చింది. ఇందులో 334 సీసీ లిక్విడ్ కూల్డ్ కటార్ ఇంజిన్‌ను ఉపయోగించారు. 30 హెచ్‌పీ శక్తి, 30 ఎన్‌ఎం టార్క్‌తో పాటు లీటరుకు 30 కిలోమీటర్ల మైలేజీ అందేలా ఇంజిన్‌ను ట్యూన్ చేసినట్లు కంపెనీ తెలిపింది. దీని ధర కూడా రూ.2,05,969 (ఎక్స్‌షోరూమ్). కొత్త బైక్‌లతో పాటు కొనుగోలు దారులకు ఆకర్షణీయమైన అమ్మకాల తర్వాత సేవలను కూడా ప్రకటించింది. నాలుగేళ్లు లేదా 50 వేల కిలోమీటర్ల వారంటీని ప్రామాణికంగా ఇస్తోంది. దీన్ని ఆరేళ్ల వరకు పొడిగించుకునే అవకాశం ఉంది. ఏడాది పాటు ఉచిత రోడ్‌సైడ్ అసిస్టెన్స్‌ను అందిస్తోంది. దీన్ని ఎనిమిదేళ్ల వరకు పొడిగించుకోవచ్చు. ఐదేళ్ల వార్షిక నిర్వహణ ప్యాకేజీ కూడా అందుబాటులో ఉంచింది. కొత్త రంగుల శ్రేణికి దేశవ్యాప్తంగా బుకింగ్‌లు ప్రారంభమైనట్లు కంపెనీ వెల్లడించింది.

# స్పోర్ట్స్

## భారత హాకీ జెర్సీ మార్పుపై వివాదం- వివరణ ఇచ్చిన హాకీ ఇండియా

స్పోర్ట్స్ డెస్క్:
వచ్చే నెల బెల్జియం, నెదర్లాండ్స్ వేదికలుగా జరగనున్న ఎఫ్ఐహెచ్ పురుషుల, మహిళల హాకీ ప్రపంచకప్‌లకు సంబంధించి భారత జట్ల కొత్త జెర్సీల అంశం క్రీడా వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. దశాబ్దాలుగా వస్తున్న సాంప్రదాయ నీలం రంగు స్థానంలో కాషాయం రంగు జెర్సీలను ఆవిష్కరించడంపై మాజీ కెప్టెన్ వీరేన్ రస్కిన్హాతో పాటు అభిమానుల నుంచి విమర్శలు వ్యక్తమయ్యాయి. అయితే, ఈ వివాదంపై స్పందించిన హాకీ ఇండియా గురువారం (జులై 30) ఒక ప్రకటన విడుదల చేసింది. జెర్సీ మార్పు వెనుక ఉన్న సాంకేతిక కారణాలను స్పష్టం చేసింది. అంతర్జాతీయ హాకీ మ్యాచ్‌లు జరిగే బ్లూ సింథటిక్ (టర్ఫ్) మైదానాల్లో ఆటగాళ్లు నీలం రంగు దుస్తులు ధరించడం వల్ల దృశ్యం సరిగా ఉండటం లేదని హాకీ ఇండియా తెలిపింది. మైదానం రంగు, కిట్ రంగు కలిసిపోవడం వల్ల ఆటగాళ్ల స్పష్టతలోపిస్తోందని మైదానంలో కోచ్‌లు, ఆటగాళ్లతో పాటు సహాయక బృందం నుంచి ఫీడ్‌బ్యాక్ వచ్చిందని పేర్కొంది. కేవలం ఆటగాళ్ల పనితీరును మెరుగుపరచడానికి, సాంకేతిక ప్రయోజనాల కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించింది.




అంతేకాకుండా, కాషాయ రంగు మన జాతీయ జెండాలోని మూడు రంగులలో ఒకటి కావడమే కాక, శౌర్యానికి ప్రతీకగా నిలుస్తుందని స్పష్టం చేసింది. గతంలో కూడా జట్టు జెర్సీ రంగులు మారిన దాఖలాలు ఉన్నాయని హాకీ ఇండియా ఈ సందర్భంగా గుర్తుచేసింది. 2014 ప్రపంచకప్‌లో భారత జట్టు పసుపు రంగు జెర్సీలో ఆడగా, 2018 ప్రపంచకప్‌లో స్కై బ్లూ విభిన్నమైన డిజైన్‌తో వచ్చిందని తెలిపింది. మరోవైపు, భారత మాజీ కెప్టెన్ వీరేన్ రస్కిన్హా తన పోస్ట్‌ను అనవసరంగా రాజకీయం చేస్తున్నారని కూడా విమర్శించాడు. 'జెర్సీ రంగు మార్పుపై చాలా అనవసరమైన రాజకీయ వ్యాఖ్యలు చూస్తున్నాను. నేను జోలికి వెళ్లాలనుకోవడం లేదు. హెచ్ఏకు చాలా విన్రమంగా నా అభిప్రాయా లను తెలియజేశాను. ఫుట్‌బాల్‌కు అర్జెంటీనా ఎలాగో, హాకీకి భారతదేశం కూడా అంతే' అని వీరేన్ పేర్కొన్నాడు. మొత్తంగా హాకీ ఇండియా నుంచి క్లారిటీ రావడంతో ప్రస్తుతం ఈ జెర్సీ రగడకు తెరపడినట్లయింది.

## కామన్వెల్త్ గేమ్స్ 2026: పసిడి వేటలో నీరజ్ చోప్రా..!

స్పోర్ట్స్ డెస్క్:
గ్లాస్గో వేదికగా జరుగుతోన్న కామన్వెల్త్ గేమ్స్ 2026 ఎనిమిదో రోజు క్రీడాభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఘట్టం ఆరంభమైంది. భారత 'గోల్డెన్ బాయ్', మాజీ ఒలింపిక్ ఛాంపియన్ నీరజ్ చోప్రా పురుషుల జావెలెన్ త్రో క్వాలిఫికేషన్ రౌండ్‌లో తన ప్రచారాన్ని ఘనంగా ప్రారంభించాడు. ఎనిమిదేళ్ల విరామం తర్వాత కామన్వెల్త్ గేమ్స్‌లోకి పునరాగ మనం చేసిన నీరజ్, టాప్-3లో నిలవడమే లక్ష్యంగా మైదానంలోకి దిగాడు. ఈ క్వాలిఫయింగ్ పోటీలో శ్రీలంకకు చెందిన రుమేష్ పతిరాగే తొలి ప్రయత్నం లోనే 82.84 మీటర్ల దూరం విసిరి ముందంజలో నిలవగా, పాకిస్థాన్‌కు చెందిన అర్షద్ నదీమ్ 78.63 మీటర్ల దూరాన్ని నమోదు చేశాడు. ఇక గోల్డెన్ బాయ్ నీరజ్ చోప్రా తొలి యత్నంలో 76.28 మీటర్ల దూరం సాధించి ఫైనల్ అర్హత దిశగా అడుగులు వేశాడు. అలానే నీరజ్ తన రెండవ ప్రయత్నంలో మెరుగైన ప్రదర్శనతో పాయింట్ల పట్టికలో 5వ స్థానానికి చేరుకున్నాడు. అతను రెండో ప్రయత్నంలో 79.61 మీటర్ల త్రోను నమోదు చేశాడు. మరోవైపు అథ్లెటిక్స్ విభాగంలో భారత డెకాథ్లెట్ తేజస్విన్ శంకర్ 100 మీటర్ల స్ప్రింట్ రేసును 10.96 సెకన్లలో పూర్తి చేసి ఆకట్టుకున్నాడు. ఇక ఇప్పటికే భారత వెయిట్‌లిఫ్టింగ్ బృందం ఆరు పతకాలతో అద్భుత ప్రదర్శన చేయగా, రాబోయే ఈవెంట్లలో మరిన్ని పతకాలను సొంతం చేసుకునేందుకు భారత్ సన్నాహాలు చేస్తోంది. నీరజ్ ఫైనల్‌కు అర్హత సాధిస్తే పసిడి పతకం దిశగా భారత్ మరో అడుగు ముందుకేసినట్లేనని అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.




## బంగ్లాదేశ్ అత్యంత సురక్షితం దేశం: తమీమ్ ఇక్బాల్




స్పోర్ట్స్ డెస్క్:
బంగ్లాదేశ్ లో భారత జట్టు పర్యటనపై సందిగ్ధత కొనసాగుతూనే ఉంది. షెడ్యూల్ ప్రకారం గతేడాది ఆగస్టులోనే 3 వన్డేలు, 3 టీ20లను ఆడేందుకు టీమిండియా వెళ్లాల్సి ఉంది. అయితే సమయంలో బంగ్లాదేశ్ లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో నాడు జరగాల్సిన సిరీస్‌ను ఈ ఏడాది సెప్టెంబర్‌కు వాయిదా వేస్తూ అప్పుడు నిర్ణయం తీసుకున్నారు. బంగ్లాదేశ్‌లో భద్రతపరంగా ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉద్దేశంతో తాజాగా బీసీసీఐ పునరాలోచనలో పడింది. ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు అధ్యక్షుడు తమీమ్ ఇక్బాల్ మీడియా సమావేశంలో కీలక వ్యాఖ్యలు చేశారు. బంగ్లాదేశ్ అత్యంత సురక్షితమైన దేశమని, భారత్ తప్పకుండా తమ దేశానికి వస్తుందనే నమ్మకం ఉందని ఇక్బాల్ ఆశాభావం వ్యక్తం చేశారు. 'భారత్‌తో సిరీస్ జరుగుతుందా లేదా అనే విషయం గురించి ఇప్పుడే చెప్పలేను. కానీ, తప్పకుండా ఆ జట్టు బంగ్లాలో పర్యటిస్తుందని ఆశిస్తున్నాను. ఇప్పటికే భారతక్రికెట్ బోర్డుతో సంప్రదింపు లు జరుపుతున్నాం. ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనేందుకు ప్రయత్నిస్తున్నాం. భారత్ - బంగ్లా మధ్య సిరీస్ ఆసక్తికరంగా ఉంటుందని భావిస్తున్నా. భద్రతపరంగా బంగ్లాదేశ్ అత్యంత సురక్షితమైన దేశం. ఇక్కడ వారికి ఎలాంటి ముప్పు ఉండదు. మా వైపు నుంచి అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటున్నాం' అని తమీమ్ స్పష్టం చేశారు. భారత్ చివరిసారిగా 2022లో బంగ్లాదేశ్‌లో మూడు వన్డేలు, రెండు టెస్టుల సిరీస్ కోసం పర్యటించింది. ఆ సిరీస్‌లో బంగ్లాదేశ్ 2-1 తేడాతో వన్డే సిరీస్‌ను కైవసం చేసుకోగా, భారత్ పుంజుకుని టెస్టు సిరీస్‌ను 2-0 తేడాతో క్లీన్‌స్వీప్ చేసింది. భారత్ ప్రస్తుతం శ్రీలంకలో జరగబోయే టెస్ట్ సిరీస్ కోసం సన్నద్ధమవుతుండగా, బంగ్లాదేశ్ రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ కోసం ఆస్ట్రేలియాలో పర్యటించనుంది.

VARTHAA SAKSHAMU
వార్త సాక్ష్యం
Editor : SAGINALA RAVI KUMAR
తెలుగు దిన పత్రిక
శుక్రవారం 31 జూలై 2026

## 'కాంతార' హీరోకు మరో ప్రతిష్ఠాత్మక పురస్కారం

కాంతార' చిత్రంతో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నటుడు, దర్శకుడు రిషబ్ శెట్టికి అంతర్జాతీయ వేదికపై అరుదైన గౌరవం లభించింది. ఆస్ట్రేలియాలో నిర్వహించే ప్రతిష్ఠాత్మక 'ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ మెల్‌బోర్న్' 2026లో ఆయన 'లీడర్‌షిప్ ఇన్ సినిమా' పురస్కారానికి ఎంపికయ్యారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను తన సినిమాల ద్వారా ప్రపంచానికి పరిచయం చేసినందుకు గాను IFFM ఈ అవార్డుతో ఆయన్ను సత్కరించనుంది. ఆగస్టు 13న మెల్‌బోర్న్‌లో జరగనున్న వేడుకలో రిషబ్ శెట్టి ఈ పురస్కారాన్ని అందుకోనున్నారు. ఈ గౌరవంపై రిషబ్ శెట్టి స్పందిస్తూ హర్షం వ్యక్తం చేశారు. "ఈ పురస్కారానికి ఎంపికవడం చాలా గౌరవంగా భావిస్తున్నాను. మన సంస్కృతిని, మూలాలను ప్రతిబింబించే కథలకే నేను ఎప్పుడూ ప్రాధాన్యతనిస్తాను. ఇటువంటి కథలు ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను ఆకట్టుకోవడం సంతోషాన్నిస్తోంది. మెల్‌బోర్న్‌లో భారతీయ సినిమా వైవిధ్యాన్ని అందరితో కలిసి వేడుక చేసుకోవడానికి ఎదురుచూస్తున్నాను" అని రిషబ్ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, రిషబ్ శెట్టి ప్రస్తుతం ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవితం ఆధారంగా తెరకెక్కుతున్న 'ది ప్రైడ్ ఆఫ్ భారత్: ఛత్రపతి శివాజీ మహారాజ్' చిత్రంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారు.



# వచ్చేసింది 'రామాయణ' ట్రైలర్

# అంచనాలకు మించి విజువల్ వండర్!



భారత సినీ ప్రేక్షకులు అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'రామాయణ'. ఎట్టకేలకు ఈ సినిమాకు సంబంధించిన తొలి భాగం ట్రైలర్‌ను ఈరోజు తెల్లవారుజామున చిత్రబృందం విడుదల చేసింది. రాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్ నటిస్తున్న ఈ చిత్ర ట్రైలర్, విడుదలైన క్షణం నుంచే సోషల్ మీడియాలో ప్రభంజనం సృష్టిస్తోంది. అద్భుతమైన విజువల్స్, భారీ తారాగణం, ఆకట్టుకునే నేపథ్య సంగీతంతో ట్రైలర్ అంచనాలను మించి ఉందని ప్రేక్షకులు ప్రశంసలు కురిపిస్తున్నారు. 4.09 నిమిషాల నిడివితో కట్ చేసిన ఈ ట్రైలర్ ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగింది. ముల్లోకాలకు అధిపతిని తానేనంటూ గర్వంగా ప్రకటించుకునే రావణుడి (యశ్) సంభాషణతో ట్రైలర్ ప్రారంభమవుతుంది. లోకంలో అధర్మం పెరిగిపోతున్నప్పుడు, విష్ణువు రాముడి అవతారంలో భూమిపైకి వస్తాడు. రాముడి (రణ్‌బీర్) బాల్యం, రాక్షసులతో పోరాటాలు, సీతతో వివాహం వంటి ఘట్టాలను చూపించారు. ఆ తర్వాత 14 ఏళ్ల వనవాసం, లక్ష్మణుడితో కలిసి సీతారాములు అడవులకు వెళ్లడం, రావణుడు సీతను అపహరించడం వంటి కీలక సన్నివేశాలతో ట్రైలర్ కథపై ఆసక్తిని పెంచింది. ముఖ్యంగా విజువల్ ఎఫెక్ట్స్, నేపథ్య సంగీతం సినిమా స్థాయిని తెలియజేస్తున్నాయి. ఈ చిత్రంలో భారీ తారాగణం నటిస్తోంది. ఒకప్పటి 'రామానంద్ సాగర్' సీరియల్‌లో రాముడిగా మెప్పించిన అరుణ్ గోవిల్ ఇప్పుడు దశరథుడి పాత్రలో కనిపించడం విశేషం. హనుమంతుడిగా సన్నీడియోల్, లక్ష్మణుడిగా రవి దూబే, కౌసల్యగా ఇందిరా కృష్ణన్, కైకేయిగా లారాదత్త, శూర్పణఖగా రకుల్ ప్రీత్ సింగ్ తమ పాత్రల్లో ఒదిగిపోయారు. నిజానికి ఈ ట్రైలర్‌ను అధికారికంగా విడుదల చేయడానికి ముందే న్యూఢిల్లీలోని భారత్ మండపంలో, ముంబైలో, శాన్ డియాగో కామిక్-కాన్‌లో ప్రత్యేకంగా ప్రదర్శించారు. ఆ ఈవెంట్ల నుంచి కొన్ని క్లిప్స్ సోషల్ మీడియాలో లీక్ కావడంతో ట్రైలర్‌ను విడుదల చేయాలని అభిమానుల నుంచి తీవ్రమైన ఒత్తిడి వచ్చింది. ఈ నేపథ్యంలోనే మేకర్స్ అధికారికంగా ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. నితీశ్ తివారీ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను నమితా మల్హోత్రా సుమారు రూ.4000 కోట్ల భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. రెండు భాగాలుగా రానున్న ఈ చిత్రంలో 'రామాయణ: పార్ట్-1' ఈ ఏడాది దీపావళికి థియేటర్లలోకి రానుండగా, రెండో భాగం 2027 దీపావళికి ప్రేక్షకుల ముందుకు వస్తుంది.



# బాలీవుడ్ నటికి సైబర్ షాక్


# రూ. 2.43 లక్షలు కాజేసిన మోసగాళ్లు

ప్రముఖ బాలీవుడ్ నటి, నిర్మాత కీర్తి కుల్హారి సైబర్ మోసానికి గురయ్యారు. గుర్తుతెలియని వ్యక్తులు ఆమె క్రెడిట్ కార్డు నుంచి అనధికారికంగా రూ. 2,43,852 మేర లావాదేవీలు జరపడంతో ఆమె ముంబై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై అంబోలి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కాగా, నగర సైబర్ సెల్ అధికారులు దర్యాప్తు చేపట్టారు. వివరాల్లోకి వెళ్తే, జూలై 24 రాత్రి ఈ సైబర్ మోసం చోటుచేసుకుంది. అంధేరి వెస్ట్‌లోని ఓ మల్టీప్లెక్స్ వద్ద ఉన్న సమయంలో కీర్తి మొబైల్ ఫోన్‌కు బ్యాంకు నుంచి ఒక సందేశం వచ్చింది. ఆమె క్రెడిట్ కార్డును ఉపయోగించి ఏరోమెక్సికో ఎయిర్‌లైన్స్‌లో 2,525 యూఎస్ డాలర్ల విలువైన లావాదేవీ జరిగినట్లు అందులో ఉంది. దీంతో అప్రమత్తమైన ఆమె వెంటనే బ్యాంకు కస్టమర్ కేర్‌ను సంప్రదించారు. బ్యాంకు అధికారులు ఆమె ఖాతాను పరిశీలించగా, నిమిషాల వ్యవధిలోనే మొత్తం నాలుగు అనధికారిక లావాదేవీలు జరిగినట్లు గుర్తించారు. వాటి మొత్తం విలువ రూ.2.43 లక్షలకు పైగా ఉండటంతో, తదుపరి నష్టం జరగకుండా బ్యాంకు తక్షణమే ఆ కార్డును బ్లాక్ చేసింది. తాను తన క్రెడిట్ కార్డు పాస్‌వర్డ్, పిన్ లేదా ఇతర రహస్య వివరాలను ఎవరితోనూ పంచుకోలేదని కీర్తి పోలీసులకు ఇచ్చిన వాంగ్మూలంలో స్పష్టం చేశారు. మాల్వేర్ లేదా స్పైవేర్ ద్వారా ఆమె ఫోన్ లేదా కార్డు వివరాలను సైబర్ నేరగాళ్లు తస్కరించి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. 'పింక్', 'యూరి: ది సర్జికల్ స్ట్రైక్', 'మిషన్ మంగళ్' వంటి చిత్రాలతో పాటు 'ఫోర్ మోర్ షాట్స్ ప్లీజ్!', 'హ్యూమన్' వంటి వెబ్ సిరీస్‌లతో కీర్తి కుల్హారి ప్రేక్షకులకు సుపరిచితులు.



## కంగనా రనౌత్ వ్యాఖ్యల పై ఘాటుగా స్పందించిన సోనూ సూద్

బాలీవుడ్ నటి, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలతో వార్తల్లోకి ఎక్కారు. ఇటీవల జంతర్‌మంతర్ తదితర ప్రాంతాల్లో నిరసన తెలుపుతున్న జెన్-జీ యువతను ఉద్దేశించి ఆమె చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపుతున్నాయి. నిరసనకారులను 'గట్టర్ జనరేషన్' అని సంబోధిస్తూ, వారి రీల్స్ వాంతులు తెప్పించేలా ఉన్నాయని, యువత స్వేచ్ఛను దుర్వినియోగం చేస్తోందని విమర్శించడంతో సోషల్ మీడియాలో తీవ్ర ఆగ్రహజ్వాలలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారంపై నటుడు సోనూ సూద్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కంగనా ప్రవర్తనను తప్పుబడుతూ... ఒకవేళ ఆమె నిజంగానే ఆ వ్యాఖ్యలు చేసి ఉంటే అది అత్యంత సిగ్గుచేటని మండిపడ్డారు. నటులను, ప్రజాప్రతినిధులను స్టార్‌లుగా నిలబెట్టేది ఈ యువతేనని, మాట్లాడే ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించుకోవాలని హితవు పలికారు. "యువత మన వెన్నంటి ఉన్నంత కాలమే మన ఎదుగుదల ఉంటుంది. ప్రజలే దేవుళ్లు, అందరినీ కలుపుకుని పోవాలి. వారు లేకపోతే మనకు గుర్తింపు ఎక్కడిది? వృత్తి ఏదైనా ప్రజలతోనే కలిసి ఉండాలి" అని సోనూ సూద్ ఘాటుగా వ్యాఖ్యానించారు. ప్రస్తుతం సోనూ సూద్ చేసిన వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.



PRINTED ,PUBLISHED ,OWNED BY VARTHAA SAKSHAMU NEWS .Regd no:APTEL/25/A5153, EDITOR :S.RAVI KUMAR, 32-3-1, SPG PALEM, ATMAKURU, KURNOOL ANDHRAPRADESH,-518422.